ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం 14 ఆగస్టు 2017 పేజీలు 16

వైసీపీ ఎమ్మెల్యేకు ₹40 లక్షలు?

- కృష్ణసింగ్ ఖాతా నుంచి బదిలీ
- బిరదవోలు మధ్యవర్తిత్వం
- అప్పట్లో కేసు నీరుగార్చే యత్నం
- కీలక సమాచారం కోసం లోతుగా విచారిస్తున్న ఎస్పీ
- వెలుగులోకి మరో 35 మంది బుకీలు, సబ్‌బుకీలు


అనిల్‌కుమార్


డీటీఎస్ రమేష్


షంషీర్


రమేష్‌కుమార్


కృష్ణసింగ్

'తీగ లాగితే డొంక కదులుతోంది' అన్నట్లు క్రికెట్ మాఫియా వ్యవహారంలో రూ.వందల కోట్ల లావాదేవీలతోపాటు ప్రముఖుల పాత్ర, ఇతర వ్యవహారాలు బహిర్గతం అవుతున్నాయి. పోలీసు కస్టడీలో ఉన్న ప్రధాన బుకీలను రెండు రోజులుగా విచారిస్తున్న పోలీసులకు పలు ఆసక్తికర విషయాలు తెలుస్తున్నాయి. కేసును నీరుగార్చేందుకు వైఎస్ఆర్‌సీపీకి చెందిన ఓ ఎమ్మెల్యే తన సన్నిహితుడిద్వారా మధ్యస్థం చేయించి రూ.40లక్షలు తీసుకున్న వ్యవహారం , బుకీల అక్రమ ఆస్తులు, స్థిరాస్తులు కూడగట్టింది, బ్యాంకులు, లాకర్లలో విలువైన డాక్యుమెంట్లు, నగదు, నగలు కూడా విచారణలో వెలుగుచూస్తున్నాయి. తాజాగా మరో 35 మంది బుకీలు, సబ్ బుకీల వివరాలు కూడా విచారణలో తేలింది. వీరి కోసం కూడా జిల్లా ఎస్పీ పక్కా ప్రణాళికతో వేట మొదలు పెట్టారు. రెండో రోజు విచారణలో మరిన్ని వివరాలు వెల్లడయ్యాయి.

నెల్లూరు, న్యూస్‌టుడే

రహస్య ప్రదేశంలో బుకీలను విచారిస్తున్నప్పుడు బెట్టిం గ్‌కు సంబంధించి కొన్ని ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లలో ఉన్న సమాచారం, ఫోన్ నంబర్లు, నగదు లావాదేవీలకు సంబంధించి కీలకమైన సమాచారాన్ని సేకరించారు. ఈ సమాచారం ఆధారంగా కస్ట డీలో ఉన్న ప్రధాన బుకీ కృష్ణసింగ్, అతని భాగస్వామి, మరో ప్రధాన బుకీగా పేరున్న షంషీర్, ఇతర బుకీలు అని ల్‌కుమార్‌రెడ్డి, ఊటుకూరు రమేష్‌కుమార్, వెంకట రమేష్ లను రెండో రోజు ఆదివారం కూడా రహస్య ప్రదేశంలో ఉంచి వేర్వేరుగా విచారిస్తున్నారు. విచారణలో రూ. కోట్ల లావాదేవీలు, రాజకీయ నాయకులు, పోలీసులతో ఉన్న సత్సంబంధాలపైనా ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ కేసును వీఆర్‌కు వెళ్లిన డీఎస్పీ ద్వారా నీరు గార్చి కృష్ణసింగ్‌కు ఇబ్బందిలేకుండా చేసేందుకు ఓ ఎమ్మె ల్యేకు రూ.40లక్షల వరకు ఇచ్చినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై రెండు రోజుల విచారణలోనూ ఎస్పీ ప్రత్యేక దృష్టిసారించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మొత్తాన్ని కృష్ణసింగ్ నుంచి సదరు ఎమ్మెల్యేకు ఇప్పించేందుకు బిరద వోలు శ్రీకాంత్‌రెడ్డి మధ్యవర్తిత్వం చేశారు. ఈయనకు పోలీ సుశాఖలోని కొందరు డీఎస్పీలు, సీఐలతోనూ మంచి సంబం ధాలున్నాయి. ఆ పరిచయాలతో పలు కేసులను సెటిల్ మెంట్ చేయడంతోపాటు ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవ హారంలో రూ. లక్షల్లో

... మిగతా 7లో



కృష్ణం వందే జగద్గురుం

నెల్లూరు : ఇస్కాన్ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలకు ముస్తాబు చేసిన జగన్నాథుడు, సుభద్ర, బలభద్ర

ఉపబరిలో సింహపురి వ్యూహం

నంద్యాలలో జిల్లా మంత్రుల వ్యూహం

ప్రచారంలో వైకాపా ఎమ్మెల్యేలు

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే

నంద్యాల సమరంలో నెల్లూరు రాజకీయం కనిపిస్తోంది. నందుల కోటలో జరుగుతున్న ఉప ఎన్నిక పర్వంలో అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అధికార, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికలో జిల్లాకు చెందిన నేతలే ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ఎత్తులు, పై ఎత్తులు వేస్తూ వ్యూహాలకు ప్రతివ్యూహాలు పన్నుతూ ప్రణాళికాబద్ధంగా ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.

- జిల్లాకు చెందిన మంత్రులు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలంతా నంద్యాలలో పాగా వేయడంతో ఇక్కడ తీవ్ర చర్చ సాగుతోంది. ప్రస్తుతం జిల్లాకు చెందిన పలువురు తెదేపా, వైకాపా ముఖ్యనేతలు నంద్యాలలో తిష్టవేశారు. ఇరవై రోజులుగా అక్కడే ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అధికార పార్టీ నుంచి జిల్లా మంత్రులు, ఇన్‌ఛార్జి మంత్రులు, అధ్యక్షులు, నామినేటెడ్ పదవులు పొందిన జిల్లా, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ బాధ్యులు. ఇలా


... మిగతా 7లో

నీరు-ప్రగతి నాణ్యత అధోగతి

నిధులు పుష్కలం..మన్నిక ప్రశ్నార్థకం ● జలవనరులశాఖ పనుల్లో అక్రమాలు



ఈ చిత్రం చూడండి. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కొట్టాలు వద్ద పంట కాలువపై నాసిరకమైన కంకరుతో నిర్మించిన రక్షణ గోడ ఇది. కాలువలో వేగంగా నీళ్లు పారినట్లైతే ఈ గోడలు మూణ్నాళ్లకే పడిపోయే అవకాశం ఉందని స్థానిక రైతులు పేర్కొంటున్నారు.



ఈ చిత్రం చూడండి.కొడవలూరు మండలం ఎల్లాయపాళెం రెడ్డిగుంట పొలాల వద్ద నాసిరకంగా నిర్మించిన సిమెంట్ కల్వర్టు. సుమారు రూ.4.7లక్షలతో దీనిని నిర్మించారు.నీటి సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ పనులు జరిగాయి.

వివరాలు 7లో

కొడవలూరు న్యూస్‌టుడే

తగ్గిన ప్రమాదాలు.. దక్కిన ప్రాణాలు

జిల్లా ఎస్పీ చర్యలకు ప్రశంసలు



జాతీయ రహదారిపై పోలీసుల గస్తీ


న్యూస్‌టుడే, సంగం

జిల్లా ఎస్పీగా రామకృష్ణ విధులు చేపట్టేనాటికి జిల్లాలో జాతీయ రహదారుల మీద ప్రమాదాలు బాగా జరుగుతుండేవి. ప్రమాదాల సంఖ్య ఎక్కువగానే ఉండేది. వీటిలో మృతుల సంఖ్య, క్షతగాత్రుల సంఖ్య అధికంగానే ఉంటుండేది. దీంతో ఎన్నో కుటుంబాలు వీధిన పడుతుండేవి.

జూన్ నెలను పరిశీలిస్తే : కేవలం జూన్ నెలను ప్రామాణికంగా పరిశీలిస్తే ఈ నెలలో జిల్లాలో 119 రహదారి ప్రమాదాలు జరిగాయి. వీటిలో 47 కేసుల్లో 51 మంది మృతి చెందారు. మరో 72 కేసుల్లో 125 మంది గాయాలపాలయ్యారు.

ఇవీ కారణాలు : ఇలా జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను జిల్లా ఎస్పీ తన శాఖ సిబ్బంది, రవాణా శాఖ, ఆర్టీసీ సిబ్బందితో కలిసి సమీక్షించారు. సరైన అనుమతులు లేని వాహనాలు, వాహన చోదకులు, శిరస్త్రాణం, సీటు బెల్టు లేకుండా వాహనాలను నడపడం, చరవాణులతో మాట్లాడుతూ వాహనాలను నడపడం, ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉండటం వంటివి ప్రమాదాలకు కారణాలని తేలింది. దీంతో వాటికి అడ్డుకట్ట వేయాలని నిర్ణయించారు.

జిల్లాలో మృత్యు రహదారులుగా ఉన్న జాతీయ రహదారులపై కాస్త ప్రమాదాల సంఖ్య తగ్గింది. ఇందుకు అనుగుణంగా ప్రమాదాల బారిన పడి మృతి చెందేవారి సంఖ్య గణనీయంగా తగ్గింది. పలువురు మృత్యువాత నుంచి తప్పించుకున్నారు. జిల్లా ఎస్పీ రామకృష్ణ జిల్లాలో విధులు చేపట్టిన నాటి నుంచి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా బెట్టింగురాయుళ్ల ఆట కట్టించే చర్యలు చేపట్టారు. పోలీసు శాఖలో అవినీతి అక్రమాల్లో అందెవేసిన వారిని అంచెలంచెలుగా విధుల నుంచి పక్కన పెడుతున్నారు. మరోవైపు జిల్లాలో రహదారి ప్రమాదాలను అదుపు చేసేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తోంది.



వాహనచోదకులకు సూచనలు చేస్తున్న రవాణా అధికారి

8 వేల కేసులు నమోదు

గత నెల 17వ తేదీ నుంచి జిల్లా ఎస్పీ జిల్లాలో ప్రత్యేక సంచార వాహనాలను ఏర్పాటు చేశారు. పోలీసు, రవాణా, ఆర్టీసీ సిబ్బందితో ఈ వాహనాలు ఏర్పాటయ్యాయి. అయిదు బృందాలుగా ఏర్పడిన వీరందరూ జిల్లాలోని జాతీయ రహదారులపై ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.



ఒకే ద్విచక్రవాహనంపై ఇలా వెళ్లడం తగ్గింది

అనుమతులు లేని వాహనాలు, వాహనచోదకులపై కేసు నమోదు చేశారు. మిగిలిన అపరాధాలకు జరిమానా విధించారు. దాదాపుగా ఇప్పటి వరకు వీరు ఎనిమిది వేల కేసులు నమోదు చేశారు.

జాతీయ రహదారులపై ముమ్మర తనిఖీలు జరగడంతో అనవసర వాహన సాంద్రత తగ్గింది. అన్ని అనుమతులు కలిగిన వాహనాలు, వాహనచోదకులు మాత్రమే రహదారులపై రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో గత నెలాఖరు వరకు అంటే ఈ కార్యక్రమం ప్రారంభించిన 13 రోజుల వ్యవధిలోనే మంచి ఫలితాలు కనిపించాయి. జులై నెలలో జిల్లాలో 112 ప్రమాదకేసులు నమోదయ్యాయి. జూన్ నెలతో పోల్చితే ఏడు ప్రమాదాలు తగ్గాయి. 29 ప్రమాదాల్లో 30 మంది మృతి చెందారు. జూన్ నెలకన్నా 7 ప్రమాదాలు తగ్గి, మృతుల సంఖ్య తగ్గింది. 21 మంది ప్రాణాలు పదిలమయ్యాయి.

నెల్లూరు-ముంబయి రహదారి ప్రశాంతం : ఈ ఏడాది మార్చి నెల 25 నుంచి మే నెల 25 వరకు పరిశీలిస్తే ఈ జాతీయ రహదారిపై సంగం మండల పరిధిలోని ఏడు కి.మీ దూరంలోనే జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. ప్రస్తుతం ఈ రహదారిపై తిరిగి ఎటువంటి ప్రమాద ఘటనలు జరగలేదు. ద్విచక్రవాహనాలు, కార్లు వేగంగా రావడంతోనే ఈ ప్రమాదాలు జరిగాయి. ఇప్పుడు ఈ ప్రమాదాలకు అడ్డుకట్ట ఏర్పడింది. పోలీసు శాఖ ఈ చర్యలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్యుడ్ని సస్పెండ్ చేయాలని డిమాండ్



ఆందోళన చేస్తున్న భాజపా, తెదేపా, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు

పొదలకూరు, న్యూస్‌టుడే: గిరిజన గర్భిణిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డ పొదలకూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సస్పెండు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని మండల భాజపా, తెదేపా, తెలుగునాడు విద్యార్థి సంఘాల నాయకులు ఆదివారం ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఆరేళ్ల నుంచి డాక్టరు చేసిన ఆగడాలు, పేదలకు అందాల్సిన వైద్యంపట్ల నిర్లక్ష్యం, కింది స్థాయి సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడం వంటి వాటిపై జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు విచారణ జరిపి ఆయన్ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి సురేంద్రబాబు, సుబ్రహ్మణ్యం, సందీప్, బక్కయ్యనాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు తీసుకెళ్లే సమయానికి అనారోగ్యం

ఈ కేసులో వైద్యాధికారి రవీంద్రనాథ్‌ఠాగూర్‌ను పోలీసులు అరెస్టుచేసి శనివారం రాత్రి కోర్టుకు తరలించే క్రమంలో పోలీస్ స్టేషన్‌లోనే ఆయన సొమ్మసిల్లి పడిపోయారు. రక్తపోటు ఎక్కువగా ఉండటంతో ఆదివారం ఉదయం ఎస్సై జగత్‌సింగ్ ఠాగూర్‌ను పొదలకూరు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఆరోగ్యపరిస్థితి సరిగా లేకపోవడంతో మరో వైద్యుడి సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రధాన ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు కోర్టులో హాజరుపర్చుతామని ఎస్సై తెలిపారు.

నిబంధనలు అమలుచేయని బార్ సీజ్

నెల్లూరు (ఎక్సైజు)న్యూస్‌టుడే: నెల్లూరు ఎన్టీఆర్‌నగర్‌లోని మేనక బార్‌ను ఎక్సైజ్ అధికారులు ఆదివారం సీజ్ చేశారు. ఇటీవల స్థానికుల నుంచి వెల్లిన ఫిర్యాదుల మేరకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు నేతృత్వంలో అసిస్టెంట్ కమిషనర్ చెన్నకేశవులు బార్‌లో అమ్మకాలు, అక్కడి పరిస్థితులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిబంధలకు విరుద్ధంగా జరుగుతున్నాయని గుర్తించారు. దీనిపై జిల్లా కలెక్టర్ ముత్యాలరాజుకు స్థానికులు ఫిర్యాదులు చేశారు. బార్‌కు అనుమతులు ఉన్నప్పటికి సంబంధిత వ్యాపారి నిబంధనలు అమలు చేయడం లేదని అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా బార్‌ను సీజ్ చేశారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

నెలబల్లి(దొరవారిసత్రం), న్యూస్‌టుడే: మండలంలోని నెలబల్లిలో ఆదివారం రైలు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానిక గ్రామానికి చెందిన నల్లారెడ్డి శివ (46) ఆదివారం ఉదయం నెలబల్లి బీసీ కాలనీకి వెనుకవైపు ఉన్న రైలుపట్టాలపై మృతిచెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. కుటుంబ కలహాలతో ఆయన ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని భావిస్తున్నారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

కవలలకు జన్మనిచ్చి బాలింత మృతి

కవలల్లో ఒకరి దుర్మరణం ● మరొకరి పరిస్థితి విషమం

ఆచార్లపార్లపల్లి(ఓజిలి), న్యూస్‌టుడే: నెలలు నిండక ముందే పురిటినొప్పులు రావడంతో ఇద్దరు కవలపిల్లలను ప్రసవించి బాలింత మృతిచెందిన ఘటన ఓజిలి మండలం ఆచార్లపార్లపల్లిలో శనివారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. బాధితుల, గ్రామస్థుల వివరాల మేరకు గ్రామానికి చెందిన పెనిమేటి పోలమ్మ (20), భర్త సుబ్రహ్మణ్యంతో కలిసి చిల్లకూరు మండలం తిమ్మనగారిపాలెంలో ఏడాదిగా నివాసం ఉంటున్నారు. పోలమ్మ గర్భందాల్చి పది రోజుల కిందట గ్రామానికి వచ్చారు. శనివారం తెల్లవారుజామున కడుపులో నొప్పిగా ఉందనడంతో భర్త సుబ్రహ్మణ్యం ఆమెను గూడూరులోని ప్రయివేటు వైద్యశాలకు తీసుకువెళ్లారు. అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు పురిటినొప్పులు వస్తున్నాయని, నెలలు నిండకపోవడం, ఆమెలో రక్తం తక్కువగా ఉండటంతో కాన్పు చేయలేమని చెప్పేశారు. దీంతో వెంటనే గూడూరులోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పోలమ్మ ఇద్దరు ఆడ కవలలకు జన్మనిచ్చింది. రక్తం తక్కువ ఉండటం, కాన్పు సమయంలో రక్తం ఎక్కువగా పోవడంతో కాన్పు అనంతరం పోలమ్మ మృతిచెందింది. నెలలు నిండక ముందే పిల్లలు తక్కువ బరువుతో పుట్టడంతో ఇద్దరు కవలల్లో ఒకరు మృతిచెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. విషమంగా ఉన్న శిశువును మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. విషయం తెలుసుకున్న పీవోడీటీ రమాదేవి ఆదివారం గ్రామానికి చేరుకుని బాలింత మృతికి కారణాలను గ్రామస్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. బాలింతకు కాన్పు సమయంలో రక్తం తక్కువగా ఉండటం, నెలలు నిండకపోవడం వల్లే చనిపోయిందని విచారణలో తేలింది. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి గర్భస్థ సమయంలో పాటించాల్సిన ఆహారపు పద్ధతులు, వైద్య పరీక్షలపై నిత్యం క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలని, గర్భిణుల ఆరోగ్య బాధ్యతలను పూర్తిగా స్వీకరించి విధులు నిర్వహించాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు.



గ్రామస్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న పీవోడీటీ రమాదేవి

మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా శాంతి ర్యాలీ

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే : ముస్లింలు, దళితులు, మైనార్టీలపై మతోన్మాద శక్తులు చేస్తున్న దాడులను నియంత్రించాలని జమియత్ ఉలమా రాష్ట్ర కార్యదర్శి మైలానా మహమ్మద్ ఇలియాజ్ తెలిపారు. నెల్లూరులో మతోన్మాద శక్తుల దాడులను నిరసిస్తూ జెండావీధి నుంచి పాత జడ్పీ ఆఫీసు, వీఆర్సీ సెంటర్ మీదుగా గాంధీబొమ్మ వరకు జమియాత్ ఉలమా ఆధ్వర్యంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో మతాలు, కులాలకతీంగా అందరూ కలసి పోరాడారని, కాని కొన్ని మతోన్మాద శక్తులు చేస్తున్న దాడులతో ప్రజల్లో అభద్రతా భావం నెలకొందన్నారు. కొందరు తమ రాజకీయ స్వార్థం కోసం మతాలు, కులాలను అడ్డు పెట్టుకుని నిస్సహాయులైన మైనార్టీలపై దాడులకు పాల్పడటం బాధాకరమన్నారు. ఇకనైనా ఇలాంటి విద్వేషాలను రెచ్చగొట్టే వారిని అందరూ కలసికట్టుగా ఎదుర్కోవాలన్నారు. అన్ని వర్గాల వారు శాంతియుతంగా, ప్రేమగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ కాషిఫ్, షేక్ అహమద్, మదనీ, జాకీర్, సమీర్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

జొన్నవాడ(బుచ్చిరెడ్డిపాలెం),న్యూస్‌టుడే: కామాక్షితాయి అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి మండలంలోని రేబాల గ్రామానికి చెందిన గాదిరెడ్డి రామమూర్తి, రాజమ్మ దంపతులు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని నగదు రూపంలో వారి కుమార్తె వాణి, కుమారులు మల్లికార్జున, నరేంద్ర చేతుల మీదుగా ఇచ్చినట్లు ఈవో శివకుమార్ తెలిపారు.

నల్లచొక్కాలతో 16న నిరసన ప్రదర్శన

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ఈనెల 16న ట్రాన్స్‌కో సీఎండీకి సమ్మె నోటీసు ఇచ్చేందుకు అన్ని డివిజన్ల ఎలక్ట్రిసిటీ కంట్రాక్టు కార్మికులు నల్ల చొక్కాలతో ప్రదర్శనగా రావాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కంట్రాక్టు కార్మికుల యూనియన్ సూళ్లూరుపేట కమిటీ ఆదివారం నిర్ణయించింది. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు సుబ్రమణ్యం, సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు పద్మనాభయ్య, నాయుడుపేట డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మస్తానయ్య, మునీంద్రకుమార్, జ్యోతిబసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్లీపురంలో చోరీ

300 గ్రాముల వెండి, రూ.17వేల నగదు అపహరణ

అల్లీపురం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం అల్లీపురంలోని రామాలయం సమీపంలో ఉన్న అవెన్యూలో రెవెన్యూ ఉద్యోగి వెంకటప్రసాద్‌కు చెందిన నివాసంలో చోరీ జరిగిందని పోలీసులు తెలిపారు. వెంకటప్రసాద్ తంజావూర్‌లో చదువుతున్న కుమారుడి వద్దకు ఈనెల పదో తేదీన బయల్దేరి వెళ్లారు. ఆయన ఇంటి కిటికీలు తెరిచి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంకటప్రసాద్‌కు సమాచారం అందించారు. ఆయన వచ్చి తలుపులు తీసి చూడగా.. తన ఇంట్లోని 300 గ్రాముల బంగారం, రూ. 17వేలు నగదు అపహరణకు గురైందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జిల్లాలో ఎస్సైల బదిలీలు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : జిల్లాలో పనిచేస్తున్న పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న ఎస్‌కే కరీముల్లాను నెల్లూరు ఒకటో నగర పోలీసుస్టేషన్‌కు, వీఆర్‌లో ఉన్న వెంకటేశ్వర్‌రావును తడ, జగన్మోహనరావుకు వెంకటాచలం, తడ ఎస్సై ఎ.సురేష్‌బాబును ఆర్ఎస్ టాస్క్‌ఫోర్సుకు, వీఆర్‌లో ఉన్న జె.బలరామిరెడ్డిని ఇందుకూరుపేట పోలీసుస్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. వీరు వెంటనే విధుల్లో చేరాలని ఎస్పీ ఆదేశించారు.

సమాచార ప్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర	రూ. 2784
సవర ధర	రూ. 22,272
వెండి కిలో	రూ. 42,100
వెండి గ్రాము	రూ. 42.10

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు	
సన్నవి	రూ॥ 1,500
పెద్దవి	రూ॥ 3,000
పొదలకూరు	
సన్నవి	రూ॥ 1,000
పెద్దవి	రూ॥ 2,200

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	76
రిటైల్	90
లేయర్	82
బ్రాయిలర్స్	126
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	149
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	82
లేయర్	82
బ్రాయిలర్స్	134
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	158
లేయర్ మాంసం	140



దొంగాటలు ఇక సాగవ్..!

అందుబాటులోకొచ్చిన పోలీసు కొత్త యాప్

తాళం వేసిన ఇళ్లపై డేగకన్ను

తొలి విడతగా మన జిల్లాలోనే..

జిల్లాలో ఎక్కడో ఏదొక ప్రాంతంలో తాళం వేసిన ఇళ్లల్లో చోరీలు జరుగుతున్నాయి.. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దొంగలు అందరి కళ్లు గప్పి చోరీలకు పాల్పడుతూనే ఉన్నారు. ఇకపై వారి పప్పులుడకవ్. దొంగల గుట్టురట్టు చేసేలా పోలీసులు కొత్త యాప్‌ను రూపొందించారు. ప్రతి ఒక్కరి వద్దనున్న అన్ని స్మార్ట్‌ఫోన్లలో ఉపయోగించేలా దీన్ని తయారుచేశారు. తాళం వేసిన ఇంట్లో దొంగలు ప్రవేశించగానే అలారం మోగుతుంది. ఇంట్లో కదలికలు, వ్యక్తులు తిరగగానే వెంటనే పోలీసులకు సమాచారం అందేలా కొత్త యాప్‌ను రంగంలోకి దించుతున్నారు. త్వరలో దీన్ని నెల్లూరులో ప్రారంభించనున్నారు. తొలివిడతగా నరంలోని ఆరు ఠాణాల పరిధిలో అమలు చేయనున్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీని విధివిధానాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే, నెల్లూరు (వీఆర్సీ సెంటరు)

సెలవు దినాల్లో విహార యాత్రలు, బంధువుల ఊళ్లకు వెళ్లానుకుంటున్నారా..? పరుగుల జీవితానికి దూరంగా ఎక్కడికైనా వెళ్లి హాయిగా కొద్దిరోజులు గడపాలనుకుంటున్నారా..? మీ ఇంటికి తాళం వేయాలంటే భయపడుతున్నారా..? ఇందుకు జిల్లా పోలీసులు మీకు పూర్తిగా అభయహస్తమిస్తున్నారు. మీ ఇంటికి పోలీసులే ఇక సెక్యూరిటీగా వ్యవహరించనున్నారు. తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని గతంలో ఎన్నో దొంగతనాలు జరిగాయి. దోపిడీలకు పాల్పడ్డారు. దీంతో యజమానులు బయటకు వెళ్లాలంటేనే హడలిపోతున్నారు. ఇల్లు వదిలిని వెళ్లలేమని చెబుతున్నారు. వీరి కోసమే ఈ ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్)అనే యాప్‌ను తీర్చిదిద్దారు. ఇంటికి తాళం వేసినా పూర్తిగా పోలీసుల సంరక్షణలో ఉండేలా దీన్ని రూపొందించారు. తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించగానే వెంటనే అలారమ్ మోగుతోంది. ఇంటి యజమాని, సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం వెళ్లిపోతుంది. దీంతో వెంటనే అప్రమత్తమై దొంగతనాలను అరికట్టవచ్చు.

రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఇలా..

ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీసు అనే యాప్‌ను ప్లేస్టోర్, ఆపిల్ స్టోర్, విండోర్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం అందులో లాగిన్ అవ్వాలి. మీ పేరు, చిరునామా, జిల్లా, ఫోన్ నంబరు పొందుపరచాలి. ఫోన్ నంబరుకు రహస్య కోడ్ వస్తుంది. దాన్ని యాప్‌లో పొందుపరచగానే మీ పేరుతో రిజిస్ట్రేషన్ పూర్తవుతోంది. అనంతరం రిక్వెస్ట్ పోలీసు వాచ్ అనే బటన్ నొక్కితే.. ఏయే తేదీలు, ఎన్ని గంటల నుంచి ఇళ్లల్లో ఉండరో.. అందులో పొందుపరచాల్సి ఉంటుంది. మళ్లీ ఎప్పుడు ఇంటికి చేరుతారో తేదీ, సమయం అందులో ఇవ్వాల్సి ఉంటుంది. ఇక అంతే.. మీ ఇంటిపై పోలీసు నిఘా ఉంటుంది.

ఇదెలా పని చేస్తుందంటే..

వైర్‌లెస్‌తో కూడిన మోషన్ కెమెరాను ఇంట్లో ఓ మూలన బిగిస్తారు. పూర్తిగా ఇల్లు కవర్ అయ్యేలా దీన్ని ఏర్పాటు చేస్తారు. కెమెరా పరిసర ప్రాంతాల్లో కదలికలు, థర్మల్ రేడియేషన్ కలిగిన వస్తువులు వెళ్లగానే వెంటనే అలారమ్ మోగుతోంది. యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న యూజర్‌తో పాటు పోలీసు కంట్రోల్ రూమ్‌కు హెచ్చరికలు వెళ్తాయి. అక్కడ నుంచి లొకేషన్‌ను బట్టి సంబంధిత స్టేషన్‌కు సమాచారం అందుతోంది. దీంతో లొకేషన్‌తో పోలీసులు సులువుగా ఇంటికి చేరుకుంటారు. మోషన్ కెమెరాలో పిల్లులు, గాలికి, జంతువులకు అలారమ్ మోగదు. కేవలం థర్మల్ రేడియేషన్‌తో ఇది పనిచేస్తుంది. ఈ కెమెరాతో వీడియోను చూడవచ్చు. ఫొటోలు కూడా తీసి సంబంధిత యూజర్, పోలీసులకు చేరవేస్తుంది.

తొలి విడతగా నెల్లూరులో..

రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాప్‌ను అందుబాటులోకి తెస్తున్నారు. అధికారికంగా ఎక్కడా దీన్ని ప్రారంభించ లేదు. తొలుత రిజిస్ట్రేషన్లు ఆహ్వానిస్తున్నారు. అనంతపురంలో ఇప్పటికే 54 వేల మంది నమోదయ్యారు. నెల్లూరులోనూ సోమవారం నుంచి నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుంది. తొలుత నగరంలోని ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదు, బాలాజీనగర్, నెల్లూరు గ్రామీణ పోలీసుస్టేషన్ల పరిధిలోకి అందుబాటులోకి తెచ్చారు. ఒకసారి రిజిస్ట్రేషన్ అయిపోయిన తర్వాత లాంఛనంగా దీన్ని ప్రారంభిస్తారు. అనంతరం పోలీసుల నిఘా ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం జిల్లా పోలీసులు 50 యంత్రాలను కొనుగోలు చేశారు. జిల్లా వ్యాప్తంగా అమలైన అనంతరం మరిన్ని తీసుకునే అవకాశం ఉంది.

ఎలాంటి ఖర్చు లేకుండానే..

సాధారణంగా ఇంటికి సీసీ కెమెరా, సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేయాలంటే ఖర్చుతో కూడిన పని.. కానీ పోలీసులు ఎలాంటి ఖర్చు లేకుండా మీ ఇంటికి సీసీ కెమెరా అమర్చనున్నారు. యాప్‌లో పొందుపరిచిన తేదీ, సమయం ప్రకారంఇళ్లకు సాఫ్ట్‌వేర్‌ను అమర్చుతారు. రూపాయి ఖర్చు లేకుండా వారే స్వయంగా సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తారు. తిరిగి ఇంటికి చేరుకోగానే సీసీ కెమెరాను తొలగిస్తారు.





ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ఇదే.. రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఇలా ఖాళీలు భర్తీ చేయాలి..

రెండు, మూడు రోజుల్లో ప్రారంభిస్తాం

– పీహెచ్‌డీ రామకృష్ణ, జిల్లా ఎస్పీ



దొంగతనాలను అరికట్టేందుకు ఈ యాప్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. మరో రెండు, మూడు రోజుల్లో దీన్ని అధికారికంగా ప్రారంభిస్తాం. ప్రతిఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలి. అన్ని రకాల ఫోన్లకు ఇది పనిచేస్తుంది. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పోలీసులకు సహకరించాలి.

వెంకయ్యస్వామి ఆరాధనకు భారీ ఏర్పాట్లు

రూ.17లక్షలతో సౌకర్యాలు





మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం.. వెంకయ్యస్వామి ఆశ్రమం

గొలగమూడి(వెంకటాచలం), న్యూస్‌టుడే: గొలగమూడి వెంకయ్యస్వామి 35వ ఆరాధనోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆశ్రమ కార్యనిర్వహణాధికారి పి.బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. వెంకటాచలం మండలంలోని గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమ కార్యాలయంలో ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈనెల 18 నుంచి 24 వరకు వారం రోజుల పాటు జరిగే ఈ ఆరాధనోత్సవాలకు మొత్తం ఐదు లక్షల మంది భక్తులు హాజరవుతారన్న అంచనాలతో ఉన్నామని తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మొత్తం రూ.17లక్షలతో వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. రోజూ ఉదయం, రాత్రి ఉత్సవ గ్రామోత్సవం ఉంటుందని, అన్ని ఉత్సవాలకు ఒకే రకమైన అలంకరణ చేయనున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 150 వసతి గృహాలు, ఆరు వేల మంది వరకు సేద తీరేందుకు రెండు డార్మిటరీలు, కల్యాణమండపాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. భక్తుల కోసం లక్ష లడ్లు సిద్ధం చేశామన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా గొలగమూడి గ్రామంలోకి వచ్చే రెండు మార్గాల్లో పార్కింగ్‌కు స్థలం కేటాయించినట్లు తెలిపారు. నిత్యం అన్నదానంతోపాటు 24న నిరంతరం అన్నదానం ఉంటుందని వివరించారు. ఉత్సవాల సందర్భంగా రూ.50లతో ప్రత్యేక దర్శన ఏర్పాటు కల్పించామన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏడు రోజుల పాటు ఆశ్రమ ఆధ్వర్యంలో, ఇస్కపాళెం ఆరోగ్య కేంద్రం, పీఎంపీ ఆధ్వర్యంలో నిరంతర వైద్య శిబిరం కొనసాగించనున్నట్లు వివరించారు. ఆర్టీసీ వారు పది నిమిషాలకో ఆర్టీసీ బస్సు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రోజూ ఉత్సవాలతోపాటు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రత దృష్ట్యా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆరాధనోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

నగరంలో పర్యావరణ ర్యాలీ


నెల్లూరు(వైద్యం), న్యూస్‌టుడే : పర్యావరణ కాలుష్యానికి ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలనే ఉద్దేశంతో అపోలో ఆసుపత్రి, జైన్ హబ్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గో గ్రీన్ అండ్ స్టే హెల్దీ అనే ర్యాలీ కార్యక్రమాన్ని నగరంలో నిర్వహించారు. ఈ ర్యాలీని అపోలో ఆసుపత్రి నెల్లూరు యూనిట్ హెడ్ నవీన్, జైన్ హబ్ అధ్యక్షుడు శాంతిలాల్‌జైన్ జెండా ఊపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీని వీఆర్సీ నుంచి అపోలో ఆసుపత్రి వరకు కొనసాగించారు. పలువురు సైకిలిస్టులు పాల్గొని మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అపోలో ఆసుపత్రి ఫైనాన్స్ మేనేజర్ విజయకుమార్, విక్రమ్‌జైన్, దీపక్‌జైన్, దయనేష్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

నాగులవెల్లటూరులో గ్రామోత్సవం

నాగులవెల్లటూరు(చేజర్ల), న్యూస్‌టుడే : ఆకలిగొన్న వారికి అన్నం పెట్టండయ్యా.. పరుల సొమ్ము పావలా ఆశిస్తే పది పోతుండ్లాయ్యా. అన్ని జీవరాశులందు భగవంతుడు ఉన్నాడని రాసుకోండయ్యా.. అంటూ ఆధ్యాత్మిక బోధనలతో పలువురిని ప్రభావితం చేసిన భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం నాగులవెల్లటూరులో ఆదివారం వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన భక్త బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొని సంకీర్తనార్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆరాధన సందర్భంగా వెంకయ్యస్వామిని పూలతో శోభాయమానంగా అలంకరించారు. గ్రామస్థుల జయ జయ ధ్వానాల నడుమ గ్రామోత్సవం కన్నులపండుగగా సాగింది. వెంకయ్య స్వామి జన్మభూమి అయిన నాగులవెల్లటూరులో ప్రతి ఏటా ఆగస్టు 12, 13 తేదీల్లో గ్రామస్థులు ఆరాధనోత్సవాలు జరుపుతారు. వెంకయ్య స్వామి తొలుత ఆధ్యాత్మిక చింతన ప్రారంభించిన ప్రదేశంలో ఆయన శిష్యబృందం నాగులవెల్లటూరులో ఆశ్రమం ఏర్పాటు చేసింది. వెంకయ్యస్వామి కుటుంబసభ్యులు ఆగస్టు 23న, జిల్లా అంతటా ఆగస్టు 24న ఆరాధనోత్సవం నిర్వహిస్తారు.



వీధుల్లో స్వామివారి ఊరేగింపు

పుష్పగిరి ఆలయ భూములకు వేలం నిర్వహించాలి

తిక్కవరం(మర్రిపాడు), న్యూస్‌టుడే : మర్రిపాడు మండలం పొంగూరు, పల్లవోలు రెవెన్యూ పరిధిలో ఉండే పుష్పగిరి ఆలయం మఠం భూములకు వేలం నిర్వహించాలని సామాజిక కార్యకర్త నారాయణస్వామి డిమాండ్ చేశారు. సర్వే నెంబరు 666, 668, 671 నెంబర్లలో 58.35 ఎకరాల ఆలయ భూములున్నట్లు తెలిపారు. రెండేళ్లుగా పొలాలకు మఠం అధికారులు వేలం నిర్వహించడం లేదని ఆరోపించారు. 2014 అక్టోబరులో అప్పటి మర్రిపాడు ఎస్సైకి సైతం వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన బడా రైతులు ఇష్టానుసారం సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈమేరకు తహశీల్దారుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే వేలం పాటలు నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు.

కావలి

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

కావలి గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని ముసునూరు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థిని తల్లిదండ్రులు మొక్కలు నాటే కార్యక్రమం ఆదివారం చేపట్టారు. విద్యాలయంలో ఎనిమిదో తరగతి చదువుతున్న సౌమ్య తల్లిదండ్రులు విద్యాలయం ప్రిన్సిపల్ అరుణమ్మ ఆధ్వర్యంలో నీడనిచ్చే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అరుణమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.

నగర సంకీర్తన

దగదర్తి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన దగదర్తిలో ఆదివారం నగర సంకీర్తన కార్యక్రమం తితిదే ధర్మప్రచార సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఉదయం భజనలతో నగర సంకీర్తన నిర్వహించారు. ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దుర్గాభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు పేపళ్ల కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహేష్, గ్రామస్థులు తెలిపారు.

జాతీయ రహదారి.. ప్రమాదాలకు దారి



కోవూరుపల్లిలో ఆకాశవంతెన దిగువన కోతకు గురైన రహదారి

అది జాతీయ రహదారి. నిత్యం వాహనాలు రయ్‌రయ్‌మంటూ దూసుకుపోతుంటాయి. వాహనాల రద్దీకి తగినట్లుగా రహదారిని గుత్తేదారులు నిర్వహించడం లేదు. పలు ప్రాంతాల్లో రహదారి పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వంతెనలు నిర్మించిన ప్రాంతాల్లో అనుబంధ రహదారులు అధ్వానంగా ఉన్నాయి. కొన్నిచోట్ల అసంపూర్తిగా వేశారు. గ్రామాల కూడళ్లలో అయితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారైంది. దీంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇదీ జిల్లాలోని జాతీయ రహదారి పరిస్థితి.

ఏళ్లుగా అసంపూర్తి పనులు
అడుగడుగునా మృత్యుఘంటికలు

బిట్రగుంట, న్యూస్‌టుడే

జాతీయ రహదారిపై ప్రయాణం భయం భయంగా మారింది. మూడేళ్లుగా విస్తరణ పనులకు గ్రహణం పట్టింది. నిబంధనలు గాలికి వదిలేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మహోన్నతమైన లక్ష్యంతో ఆరు వరుసలుగా విస్తరిస్తున్నారు. ఈ పనులకు భారీగా నిధులు



ఇక్కడ రక్షణ కంచె ఏదీ?

కేటాయిస్తున్నా ఎక్కడ చూసినా పనులు అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టినా జాతీయరహదారి బాగుంటే కదా ప్రమాదాలు ఆగేది అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కారణాలు ఏవైనా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మండలంలో అయితే ఇటీవల ఆరుగురు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. క్షతగాత్రులు అయితే లెక్కల్లో చెప్పలేని పరిస్థితి ఉంది. బోగోలు మండలంలోని ముంగమూరుతోటలు - కప్పరాళ్లతిప్ప మధ్య ఉన్న జాతీయరహదారి విస్తరణ పనులు పరిశీలిస్తే అర్థమవుతోంది. కడనూతల చెరువు వద్ద రోడ్డు అంచుల్లో ఆగి ఉన్న లారీని కంటెయినర్ ఢీకొని తూర్పు వైపునకు దూసుకెళ్లి భారీ లోయలో పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు గాలిలో కలిశాయి. మరో ఇద్దరు గాయపడ్డారు. ముంగమూరుతోటల వద్ద కూడలిలో విస్తరణ పనులు ఆగిపోయాయి. రోడ్డు అంచుల్లో వాహనాలు నిలవడం, ఆకాశవంతెన నుంచి దూకుడుగా వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు కలిసే చోట ఆరు లైన్ల మధ్య రోడ్డు లోలెవల్‌లో ఉండడం చిన్నపాటి వర్షం కురిసినా నీరు నిలిచిపోతోంది. ప్రసన్నుడి ఆలయానికి వెళ్లే వారు, ఆలయం నుంచి రోడ్డు పైకి వచ్చే వారికి అవరోధంగా తయారైంది. ఇటీవల ఓ తెదేపా నేత ప్రాణాలతో బయటపడ్డారు. మండల సరిహద్దుల్లో మరో ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. కోవూరుపల్లి సమీపంలో కప్పరాళ్ల తిప్ప వద్ద ఆకాశవంతెన వైపునకు వెళ్లే చోట ఇద్దరు యువకులు మోటర్‌సైకిల్‌పై డివైడర్‌పై అంచుపై పెట్టిన రాయి తగిలి ప్రమాదానికి గురయ్యారు. ఈఘటనలో బాలాయపల్లి మండలంలోని నిండలికి చెందిన మస్తాన్ మృత్యుఒడిలోకి చేరాడు. కోవూరుపల్లి వద్ద అప్రోచ్ రోడ్డు దుస్థితికి చేరింది. వంతెన నిర్మాణం జరిగిందే కాని అప్రోచ్ రోడ్డు అభివృద్ధి పరచకపోవడం బిక్కుబిక్కుమంటూ వాహనాలు నడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఆకాశవంతెన దిగువన రహదారి అంచు కోతకు గురై కావలికి వెళ్లే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. కడనూతల చెరువు తూర్పువైపు నెల్లూరు వెళ్లే వాహనాలకు భద్రతే లేదు. రక్షణ కవచంగా ఏర్పాటుచేసిన ఇనుప కంచె ఇటీవల జరిగిన ప్రమాదాలకు ధ్వంసమైంది. దీనికి మరమ్మతులు చేసిన పాపాన పోకపోవడం అదుపు తప్పే వాహనదారులకు మృత్యువు ఆహ్వానం పలికేలా ఉంది. కడనూతల గ్రామం నుంచి నెల్లూరు వైపునకు వెళ్లే వాహనాలు జాతీయ రహదారిపైకి చేరే చోట అంచుల్లో నిర్మించిన కాలువ అసంపూర్తిగా ఉంది. ఇక్కడ అదుపు తప్పితే సమీప పొలాల్లో పొదల్లో దాగి ఉన్న బావిలో పడి ప్రాణాలు గాలిలో కలిసే అవకాశం ఉంది. ఆకాశ వంతెనలు ఉన్న గ్రామాల్లో ఇరువైపులా రాకపోకలకు ఏర్పాటుచేసిన వంతెనల వద్ద రోడ్లు ఘోరంగా ఉన్నాయి. విస్తరణ పనులు జరగలేదు. ఇంకా మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. వర్షం వస్తే నీరు నిలిచి ద్విచక్రవాహనచోదకులు ఈత కొట్టే పరిస్థితి ఉంది. ఇంత దయనీయస్థితి ఉన్నా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మరెందరో ప్రాణాలు పోయే వరకు విస్తరణ పనులు పూర్తికావా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలు నీరు కార్చే వారిపై చర్యలు ఉండవా? అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి జాతీయరహదారి విస్తరణ పనులు పూర్తిచేసి ప్రమాదాల నివారణకు కంకణం కట్టాలి. జరిగిన ప్రమాదాలకు మూలాలు తెలుసుకుని ఆ తరహా ప్రమాదాలు కూడా జరగకుండా చూడాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



రక్షణ కంచె ధ్వంసమైన వైనం

మందుబాబుల హల్‌చల్

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలోని దగదర్తి-సున్నపుబట్టి రహదారి మధ్య మందుబాబులు నానా అల్లర్లు చేస్తున్నారు. ఈ రహదారి మధ్య దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో మందుబాబులు రెచ్చిపోతున్నారు. రహదారి పక్కనే అటవీ ప్రాంతంలో మద్యం తాగి పేకాట ఆడుతున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రహదారిపై వెళ్లాలంటే ప్రయాణికులు భీతిల్లుతున్నారు. గతంలో ఈ అటవీ ప్రాంతంలో నెల్లూరుకు చెందిన మహిళను అత్యాచారం చేసి పెట్రోలు పోసి తగులపెట్టారు. ఇప్పటికీ ఇక్కడ వ్యభిచారం కూడా జరుగుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికే కౌరుగుంట అటవీ ప్రాంతంలో ఆటో డ్రైవరు హత్య, మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం జరిగిన సంఘటనలు ఉన్నాయి. దగదర్తి- సున్నపుబట్టి మధ్య రహదారిపై జరుగుతున్న దారుణాలపై పోలీసులు అప్రమత్తంగా లేకుంటే ముమ్ముందు మరిన్ని సంఘటనలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలో మద్యం దుకాణల ఎదురుగా ఉన్న వీధుల్లో మందుబాబుల ఆగడాలు శృతిమించుతున్నాయి. దీంతో రోడ్లపై రాకపోకలు సాగించే మహిళలు, పాదచారులు అసౌకర్యానికి గురవుతున్నారు. కావలిలో చాలా మద్యం దుకాణాలు ప్రధాన వీధుల్లో నిర్వహిస్తున్నారు. దీంతో మద్యం సేవించేవారు గుంపులుగా రోడ్లపైనే కూర్చుంటున్నారు. కొందరైతే ఆరుబయటే మద్యం సేవిస్తున్నారు. ఇటుగావెళ్లే మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. మద్యం సేవించి తూలుతూ రాకపోకలు సాగించే వాహనచోదకులు ప్రమాదానికి గురవుతున్నారు. వైకుంఠపురం, ఉదయగిరిరోడ్డు, పెద్దపవనిరోడ్డులో ఒక లాడ్జీ పక్కనే ఉన్న దుకాణం, రైల్వేస్టేషన్ కూడలిలో ఈ పరిస్థితి అధికంగా ఉంది. ఈ సమస్యను ఎక్సైజ్, సివిల్ పోలీసులు పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు. మద్యం దుకాణాలు ఉదయం 10 గంటలకు తీయాలి. కానీ తెల్లారి తెల్లారకముందునే తెరుస్తున్నారు. ఉదయం పూట పాఠశాలకు విద్యార్థులు వెళ్లే సమయంలో ఆరుబయటే మద్యం సేవిస్తున్నారు. ఉదయం పూట అమ్మకాలను నిరోధించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

వారధిగా పనిచేస్తాం



ప్రసంగిస్తున్న మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీహర్ష

బిట్రగుంట, న్యూస్‌టుడే: పార్టీ ప్రగతి, యువత అభ్యున్నతి కోసం వారధిగా పనిచేస్తామని బోగోలు మండల తెలుగు యువత అధ్యక్షులు పైడి శ్రీహర్ష పేర్కొన్నారు. ఆదివారం మండల తెలుగు యువత సమావేశం బోగోలులోని తెదేపా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా యువత అధ్యక్షులు శ్రీహర్ష మాట్లాడుతూ రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర సూచనల మేరకు మండలంలో నిరుద్యోగ యువకుల జాబితా తయారు చేసి నివేదించామన్నారు. వారి ఉద్యోగ అర్హతలను బట్టి శిక్షణ ఇప్పించి ప్రైవేటు సంస్థల్లో అయినా ఉద్యోగాలు ఇప్పించేందుకు తమ పార్టీ నేతలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాయసం శ్రీనివాసులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సంగటి మాల్యాద్రి, శ్రీప్రసన్నవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పి.రవీంద్రబాబు, జిల్లా, మండల యువత వివిధ విభాగాల నేతలు పలువురు పాల్గొన్నారు.

ముగిసిన గంగమ్మ మహాకుంభాభిషేకం

అల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో శ్రీ గంగమ్మ మహాకుంభాభిషేక ఉత్సవాలు ఆదివారం ఉదయం ముగిశాయి. అమ్మవారికి శనివారం రాత్రి గ్రామోత్సవం జరిగింది. ఉత్సవాల్లో గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బంధువుల రాకతో గ్రామంలో కోలాహలం నెలకొంది.

నేడు చైనా వస్తువుల బహిష్కరణ ర్యాలీ

కావలి, న్యూస్‌టుడే: స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో చైనా వస్తువుల బహిష్కరణ ర్యాలీ జరుగుతుందని ఈసంస్థ నగర కార్యదర్శి వేణు ఆదివారం తెలిపారు. పట్టణంలోని ఐదులాంతర్ల కూడలి నుంచి ఈ ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్టీసీకీ పోటెత్తిన ప్రయాణికులు

వరుస సెలవులొచ్చాయి. పట్టణాల్లో ఉంటున్న వారు గ్రామాలకు బయలుదేరారు. విద్యార్థులు సొంత ఊళ్లకు పయనమయ్యారు. దీంతో బస్సులన్నీ కిటకిటలాడుతున్నాయి. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులతో కిక్కిరిసింది. కావలి బస్టాండులో ప్రయాణికుల రద్దీ కానొచ్చింది. బస్సుల కోసం ఎంత సమయమైనా వేచిచూడడం కానొచ్చింది. మరోవైపు రైళ్లల్లోనూ కాలు తీసి కాలుపెట్టే పరిస్థితి లేదని బస్సు ప్రయాణాలకే మొగ్గుచూపారు. దీంతో ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులతో రద్దీగా మారింది.

– కావలి, న్యూస్‌టుడే

తెరపై ఈనాడు

కావలి

మానస : ఫిదా

లత : లై

స్రవంతి : జయ జానకి నాయక

వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి





బస్టాండులో బస్సుల కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు.. కిటికీల నుంచి సీట్లు వేసుకుంటున్న దృశ్యం

కావలి

15, 16 తేదీల్లో శ్రీకృష్ణ జయంతి మహోత్సవాలు

అల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన అల్లూరులోని ఓం బ్రహ్మానంద గీతాశ్రమంలో శ్రీ కృష్ణ జయంతి మహోత్సవాలు మంగళ, బుధవారాల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు శ్రీ సిద్ధేశ్వరానంద స్వాముల వారి అధ్యక్షతన జరుగుతాయన్నారు. మంగళవారం ఉదయం ఐదు గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని భక్తులు కార్యక్రమాలకు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నాడు — కాలువలో పూడిక తీత — నేడు



కాలువలో పేరుకుపోయిన చెత్త



తొలగించాక

పట్టణంలోని వైకుంఠపురం ప్రధాన రహదారిలో మురుగు కాలువ పూడుకుపోయింది. దీంతో మురుగునీరు ఎక్కడిద క్కడే నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దోమల సమస్య తీవ్రమవుతోంది. దీనిపై ఓ పాఠకుడు పంపిన చిత్రం 'మీరూ స్పందించండి' శీర్షికన 'ఈనాడు'లో ఆగస్టు ఏడో తేదీ ప్రచురితమైంది. స్పందించిన పుర అధికారులు, సిబ్బంది కాలువలో పేరుకుపోయిన పూడిక తొలగించారు. దీంతో మురుగునీరు సక్రమంగా వెళుతోంది.

నాడు — కాలువ శుభ్రం — నేడు



కాలువలో పేరుకుపోయిన చెత్త..



శుభ్ర చేశాక కాలువ

పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి వడ్డిపాలెం వెళ్లే వీధిలోని మురుగుకాలువ చెత్తతో నిండిపోయింది. దీంతో ఎక్కడి మురుగునీరు అక్కడే నిల్వ ఉంటుంది. దీనిపై ఓ పాఠకుడు పంపిన చిత్రం 'మీరూ స్పందించండి' శీర్షికన 'ఈనాడు'లో ఆగస్టు 10వ తేదీ ప్రచురితమైంది. స్పందించిన పుర అధికారులు, సిబ్బంది మురుగుకాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించి మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చేశారు.

వైకుంఠపురం, వడ్డిపాలెంరోడ్డు, వివేకానందపార్కువీధి, వెంగళరావునగర్ - న్యూస్‌టుడే, కావలి పట్టణం

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే వాట్సప్ నెంబరు :
బోగోలు : 9494295858, కావలి(పురపాలకం) : 8500756423
కావలి(గ్రామీణం) : 8008574974, దగదర్తి : 9866132252
అల్లూరు: 8008051666



సమస్య: పట్టణంలోని వివేకానంద పార్కు వీధిలోని ఒరవ కాలువలో చెత్తాచెదారం పేరుకపోయింది. దీంతో పందులు, కుక్కలు చేరడంతో పారిశుద్ధ్య సమస్య ఏర్పడుతోంది. ఇటుగా వెళ్లేవారు దుర్గంధాన్ని భరించలేక ముక్కులు మూసుకుంటున్నారు. కాలువలో చెత్త తొలగించాలి. **- మహి, స్థానికుడు**

పరిష్కారం: వెంటనే చెత్త తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

- ఎ.వెంకటేశ్వర్లు, పుర కమిషనర్



సమస్య: పట్టణంలోని వెంగళరావునగర్ 100 అడుగుల రోడ్డు మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం కూడలిలోని మురుగుకాలువ చెత్తతో నిండిపోయింది. దీంతో మురుగునీరు సక్రమంగా వెళ్లడం లేదు. కాలువలో చెత్త తొలగించి మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చూడాలి. **- ఆనంద్, స్థానికుడు**

పరిష్కారం: సిబ్బందిని పంపి కాలువలో పేరుకపోయిన చెత్త తొలగించేలా చూస్తాం. **- ఎ.వెంకటేశ్వర్లు, పుర కమిషనర్**

అల్లూరు చెరువులో ఆక్రమణలు

అల్లూరు, న్యూస్‌టుడే: సుమారు 45 వేల ఎకరాలకు సాగునీరు అందించే అల్లూరు చెరువులో మళ్లీ ఆక్రమణల పర్వం మొదలైంది. చెరువులో నీరు పూర్తిగా లేకుండాపోవడంతో అక్రమార్కులు బరితెగించారు. హద్దులు వేస్తున్నారు. చెరువు మధ్యలో రెండు చోట్ల నీటి మట్టం ఎక్కువ ఉన్న సమయంలో పొలం మునిగి పోకుండా ఎత్తుగా కట్ట పోశారు. ఇలా రెండు చోట్ల చెరువు స్థలాన్ని అక్రమించారు. ఆక్రమణల పర్వం నాయకుల అండదండలతో జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిత్రం ఏమిటంటే సమీపంలోనే కాంక్రీటు లైనింగ్ పనులు సాగునీటి సంఘం ప్రతినిధులు చేస్తున్నారు. అయినా వీరి దృష్టికి ఈ విషయం రాకపోవడం విశేషం. చెరువులను కాపాడాల్సిన సాగునీటి సంఘం ప్రతినిధులు ఎలా స్పందిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. కేవలం పనుల కోసం పదవులు కాకుండా చెరువును రక్షించాల్సిన బాధ్యత వీరి మీద ఉందని రైతులు అంటున్నారు. ఈ విషయం నీటి పారుదల శాఖ ఏఈ పెంచలబాబు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని వివరించారు.



చెరువును ఆక్రమించి కట్ట వేసిన ప్రాంతం

చర్చలకు ప్రజాసంఘాలు, వామపక్ష నాయకులు హాజరుకావాలి

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని జవహర్‌భారతి జూనియర్ కళాశాలలో తొలగించిన సిబ్బంది వ్యవహారంలో కళాశాల యాజమాన్యం రాజీ చర్చలకు వస్తే సిబ్బందికి మద్దతుగా నిలిచిన వామపక్ష నాయకులు, ప్రజాసంఘాల నాయకులు అందరూ హాజరుకావాలని విశ్వోదయ న్యాయ పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని కరోనేషన్ రీడింగ్ రూంలో ఆదివారం ప్రజాసంఘాలు, వామపక్ష నాయకులు సమావేశమయ్యారు. విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి తరపున కళాశాలలో పనిచేస్తున్న గ్రంథాలయ ఉద్యోగి నిరసన వ్యక్తం చేస్తున్న వారి వద్దకు వచ్చి డిమాండ్లు తెలపాలని కోరారు. తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం అందించాలన్న డిమాండ్‌లను తెలిపినట్లు సమావేశంలో చెప్పారు. దీనిపై రెక్టార్ చర్చలకు వస్తానని అంటున్నాడని, దీనిపై ఇన్ని రోజులు ఆందోళనలో పాల్గొన్న నాయకులందరు హాజరయ్యే విధంగా ఉండాలని సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో న్యాయపోరాట కమిటీ కన్వీనర్ భాస్కర్, కో కన్వీనర్ పెంచలయ్య, సభ్యులు పాల్గొన్నారు.



సమావేశమైన ప్రజాసంఘాలు, వామపక్ష నాయకులు

ఇంటింటికీ భాజపా

పాతవూరు(కావలి పట్టణం), న్యూస్‌టుడే: పట్టణంలోని ఆరో వార్డులో ఇంటింటికీ భాజపా కార్యక్రమం భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం ప్రధాని మోదీ అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాతవూరులోని సమస్యల పరిష్కారానికి భాజపా ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. పథకాలు ప్రజల దరిచేరేలా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా కావలి ప్రధాన కార్యదర్శి యడవల్లి రమణయ్య, వార్డు ఇన్‌ఛార్జి పి.రవీంద్ర, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, మహిళా నాయకులు జి.పద్మ, ప్రమీల, భాజపా పట్టణ నాయకులు పి.మధు, వి.తిరుపతయ్య, డి.శ్రీనివాసులు, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు భరత్‌కుమార్

నేటి నుంచి మల్లేశ్వర స్వామి ఆలయ ప్రారంభ వేడుకలు

బోగోలు(బిట్రగుంట): మండల కేంద్రమైన బోగోలు పంచాయతీ శ్రీవీరాంజనేయస్వామి వీధిలో నిర్మించిన శ్రీకామాక్షితాయి సమేత మల్లేశ్వరస్వామి ఆలయ ప్రారంభ వేడుకలు సోమవారం నుంచి బుధవారం వరకు వైభవంగా జరగనున్నాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త లంకా రాధాకృష్ణయ్యనాయుడు-వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వందేళ్ల చరిత్ర కలిగిన ఆలయ పునఃనిర్మాణం జరిగింది. బుధవారం ఉదయం 9.04 గంటలకు శ్రీకామాక్షితాయి సమేత మల్లేశ్వరస్వామి, గణపతి, సుబ్రమణ్యేశ్వర స్వామి, నందీశ్వర, నవగ్రహ, శిఖర కలశాలు, ధ్వజస్తంభ మహోత్సవాలు జరగనున్నాయి. అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు శివపార్వతుల శాంతి కల్యాణ మహోత్సవం జరుగుతోంది. సోమవారం నుంచి ఆలయ ప్రారంభ వేడుకలు వైభవంగా చేపడుతున్నందున సోమ, మంగళ, బుధ వారాల్లో జరిగే కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకోవాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త లంకా రాధాకృష్ణయ్యనాయుడు-వరలక్ష్మి దంపతులు భక్తులకు ఆహ్వానం పలికారు.

పోస్టర్ రహిత పట్టణం

పట్టణాన్ని పోస్టర్ రహితంగా తీర్చిదిద్దేందుకు పుర పాలకులు చర్యలు చేపట్టారు. ఎక్కడ చూసినా వివిధ రకాల పోస్టర్లు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో కూడా నానార కాల పోస్టర్లు అంటిస్తున్నారు. దీంతో పట్టణం కళావిహీనంగా కనిపిస్తోంది. దీన్ని గమనించిన పాలకులు ఈ పరిస్థితి మార్చాలని నిర్ణయించారు. గోడలపై పోస్టర్లన్నింటినీ తీసేయించారు. వీటి స్థానంలో అందమైన బొమ్మలు వేయిస్తున్నారు. పట్టణంలో ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలైన ఆర్డీవో, తహశీల్దారు, పుర కార్యాలయాల గోడలకు అటు ఇటు వివిధ రంగులతో కూడిన బొమ్మలు వేశారు. గోడలను బొమ్మలతో ఎంతో అందంగా తీర్చిదిద్దారు. కావలి-ఉదయగిరి రోడ్డులోని వంతనపై గోడలు, వంతెన కింద చిలుక, చేప, పూల మొక్కలతో వేసిన బొమ్మలు పట్టణ ప్రజలను ఆకర్షిస్తున్నాయి. మిగిలిన ప్రభుత్వ కార్యాలయాలకు త్వరలో రంగులు వేస్తామని పుర అధికారులు చెబుతున్నారు. కావలి పట్టణాన్ని పూర్తి స్థాయిలో పోస్టర్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామని పుర కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు.





వంతెనపై గోడలకు బొమ్మలు వేస్తున్న దృశ్యం.. గోడలపై అందమైన బొమ్మలు

- న్యూస్‌టుడే, కావలి పట్టణం

కృష్ణం వందే జగద్గురుం

నేడు శ్రీకష్ణజన్మాష్టమి మహోత్సవాలు ప్రారంభం



పాటలు పాడుతూ మహిళా భక్తుల నృత్యాలు

నెల్లూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: శ్రీకృష్ణజన్మాష్టమి పర్వదినం సందర్భంగా నెల్లూరులోని శ్రీకృష్ణమందిరాల్లో పండుగశోభ కనువిందుచేస్తోంది. సోమవారం ఉదయం నుంచి ప్రారంభమయ్యే ఈవేడుకల కోసం ఆయా ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మూలాపేటలోని శ్రీరుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం, ఇస్కాన్ సిటీలోని ఇస్కాన్‌మందిరం, కామటి వీధిలోని సంతనగోపాలస్వామి మందిరం, రాజేంద్రనగర్‌లోని శ్రీమురళీకృష్ణమందిరం, భక్తవత్సలనగర్‌లోని శ్రీకృష్ణమందిరం, నిప్పోవెనుక ఉన్న హౌసింగ్‌బోర్డుకాలనీలోని కృష్ణమందిరం, స్థానిక కొండాయపాళెం గేటు కూడలి సమీపంలోని శ్రీకృష్ణయోగమందిరం, వేదాయపాళెంలోని శ్రీగురువాయిర్ మహావిష్ణువు దేవస్థానం, మహాత్మగాంధీనగర్‌లోని శ్రీకృష్ణమందిరం, స్టోన్‌హౌస్‌పేటలోని భగవద్గీత మందిరం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాలను సుందరంగా అలంకరించారు. ఆలయాల సమీపంలోని వివిధ ప్రాంతాల్లో ఉట్టిమహోత్సవం నిర్వహించనున్నారు. మామిడితోరణాలు, పుష్పాలు, విద్యుత్తు దీపాలలతో ఆలయాలు, అక్కడి పరిసరాల్లో అలంకరణలు చేశారు. వివిధ సంస్థల నిర్వాహకులు జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు సోమవారం, మంగళవారాల్లో జరిగే కార్యక్రమాల్లో బహుమతులు అందివ్వనున్నారు.



కృష్ణమందిరంలో భక్తుల సందడి



విద్యుత్తు కాంతులలో ఇస్కాన్ శ్రీకృష్ణ మందిరం

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS





BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

డీలర్లు/సబ్‌డీలర్లు కావలెను M.C బ్రాండ్ సోడా&కూల్‌డ్రింక్స్ మార్కెట్ చేయుటకు నెల్లూరు జిల్లాలో కావలెను. సంప్ర: ✆ 9966888922, 9989158520.

EDUCATION

గ్రూపు JOB కావాలంటే IAS, గ్రూప్ I/II/IV VRO, VRA, SI, కానిస్టేబుల్స్, రైల్వేస్‌లో ఉద్యోగం 6 నెలల నుండి 12 నెలల ఆదర్శ లాంగ్‌టర్మ్ కోచింగ్ (ఆగష్టు 17 ఉ॥, 9 గం॥కు ప్రారంభం)తోనే సాధ్యం. ఆదర్శ VRC చాకలివీధి, నెల్లూరు. Cont: 93916 34466

REAL ESTATE

23 లక్షల నుండి 65 లక్షల వరకు నవాబుపేట FCI కాలనీలో ఇళ్ళు మరియు రేగడిచెలిక దగ్గర ప్లాటు 3 లక్షల 20 వేలకే అమ్మబడును. ✆ 70136 44155, 96765 14994.

HOUSE FOR SALE

70 లక్షలకే 3 బెడ్‌రూమ్ డ్యూప్లెక్స్ హౌస్. 95 లక్షలకే 4 బెడ్‌రూమ్ ఇండివిడ్యూవల్ హౌస్ G+1. Opp: అపోలో హాస్పిటల్, రాంజీనగర్, 8th స్ట్రీట్, నెల్లూరు. ✆ 99890 60890

PLOT FOR SALE

నెల్లూరు, రైల్వేస్టేషన్ నుండి 4KM దూరంలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన బ్యాంకు లోను సౌకర్యంతో కలవు. అం॥ 34 వేలు మాత్రమే. ✆ 83095 99412

రిటైర్డ్ ఎంప్లాయిస్, డాక్టర్స్, NRIలకు 25% డిస్కౌంట్‌తో NUDAలో NH5, కాలేజిలు, స్కూల్స్ ప్రక్కన ఫామ్ హౌస్‌లకు, ఇళ్లకు అనువైన ప్లాట్స్ కలవు. ✆ 83095 88817

JOBS

నెల్లూరు నబీ ఇన్‌ఫ్రా నందు Job Executives, Managers కావలెను. Sal: 7 to 12+ Ins. Age: 23Y Above, Qua: 10 Above. Cont: 80967 84707, 81216 95027.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Sri క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారుచేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73959 09546, 80561 01021.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥ ✆ 97059 29922.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

R.O. మినరల్ వాటర్ ప్లాంట్ LEADS (పోపిడి) తెలియపరచిన వారికి LEADS Convert అయిన తర్వాత ఒక Lead (పోపిడి)కు Rs.3000 వేల రూపాయలు ఇవ్వబడును. ✆ 85000 74575

HOME NEEDS

PEST CONTROL

హైదరాబాద్ పెస్ట్ కంట్రోల్ ISO సర్టిఫైడ్ & లైసెన్స్ కలిగిన ఏకైక సంస్థ చెదలు, బొద్దింకల శాశ్వత నివారణకు సంప్రదించండి. అభిరామ్ హోటల్ దగ్గర, నెల్లూరు. ✆ 0861-6457775, 90005 51888

శ్రీ దుర్గ పెస్ట్ కంట్రోల్ చెదలు నివారణకు సంప్రదించండి. ✆ 99510 09299 వాసనలేని మందు ఉపయోగించబడును.

MARRIAGE SERVICES

రెడ్డి / 26/ 5'6"/ ప్రైవేట్ జాబ్ గల 1వ వరునికి. 1వ లేదా 2వ పెళ్లి, మధ్యతరగతి వధువు కావలెను. కుల పట్టింపు లేదు. సంప్రదించండి. ✆ 80968 33524, 91822 43449

కళ్యాణమస్తు మ్యారేజ్‌లింక్స్ ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులాల హిందు, ముస్లిం, క్రిస్టియన్, 1వ, 2వ, లేట్ మ్యారేజ్ సంబంధాలకై ఫొటో, బయోడేటా వాట్సాప్. ✆ 99486 17156

REAL ESTATE

20 లక్షలకే 20 అం॥ ఇల్లు కొండాయపాళెం నందు, BV నగర్‌లో 18 అం॥ తూర్పు ఫేస్ ఖాళీ స్థలం, 11 అం॥ ఖాళీ స్థలం తక్కువ ధరకే కలవు. మీరు కోరిన ఏరియాలలో కోరిన ధరలలో ఇళ్ళు, ప్లాట్లు కలవు. ✆ 72070 00444, 89777 91977

FLAT FOR SALE

చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు, నెల్లూరు, గూడూరు హైవే చిలుకూరు గ్రామం నందు 2&3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ Cell: 9845099672, 9493378732.

HOUSE FOR SALE

బుజబుజనెల్లూరు మెయిన్ రోడ్డుకి దగ్గరలో 33 1/3 అం॥ స్థలంలో అన్ని వసతులతో కట్టిన, 18 అం॥ కట్టుబడి కలిగిన అప్రూవ్డ్ బిల్డింగ్, పూర్తి వాస్తు, నార్తు ఫేస్, మంచినీటి బోర్‌వెల్, కార్‌పార్కింగ్, క్లియర్ టైటిల్. ✆ 94408 36475

PLOT FOR SALE

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కృష్ణపట్నం పోర్టు ఏరియాలలో నేషనల్ హైవేకు అతి సమీపంలో మా స్వంత లేఅవుట్లలో ప్లాట్లు అమ్మబడును. మార్కెటింగ్ చేయువారికి ఆకర్షణీయమైన కమీషన్ ఇవ్వబడును. ✆ 72071 23477, 91006 60046

1,50 వేలకే 16 1/2 అం॥ ప్లాట్ ఇంటర్నేషనల్ స్టేడియం, నగరవనం ఇండస్ట్రియల్ పార్క్ దగ్గర్లో ప్లాట్స్ కలవు. ప్రతిప్లాట్‌పై వాషింగ్ మిషన్ గిఫ్ట్. EMI సౌకర్యం. ✆ 88850 81116

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నవాబుపేట నుండి 6 KM దూరంలో వెంటనే ఇల్లుకట్టుకొనుటకు అనుకూలమైన DTCP ప్లాట్లు అంకణం 35 వేలకే అమ్మబడను. ✆ 76618 53505

నెల్లూరు త్యాగరాజునగర్ 1వ వీధి నందు 60 అంకణాల స్థలం సౌత్ ఫేసింగ్ అమ్మనమునకు కలదు. Cont: 99660 98554

నెల్లూరు సిటీ కార్పొరేషన్ లిమిట్స్‌లో వెంటనే ఇళ్లు కట్టుకోవడానికి ఇళ్లకు దగ్గరలో ప్లాట్లు ఇన్‌స్టాల్‌మెంట్‌లో అతి తక్కువ ధరలకే కలవు. ✆ 93472 42971

నెల్లూరు నగరంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి ఎదురుగా కృష్ణ చైతన్య కాలేజికి ఆనుకొని Gated Community Ventureలో తక్కువ ధరకే 16 1/2, 20 అం॥ల ప్లాటు అమ్మబడును. వాయిదాల సౌకర్యం కలదు. ✆ 70930 11018, 97006 22733

NH5కు సమీపంలో సింహపురి హాస్పిటల్ దగ్గర నారాయణ మెడికల్ కాలేజి వద్ద 108 అంకణముల క్లియర్ టైటిల్‌తో అతి తక్కువ రేటులో అమ్మబడును. ✆ 91333 45295.

నెలకు 20,000 EMI 30 నెలలు సదుపాయంతో NH5కి దగ్గరలో విక్రమ సింహపురి యూనివర్శిటికి చేరువలో మరియు కోడూరు బీచ్ రిసాట్‌కి ఆనుకొని స్పెషల్ Instalmentలో ప్లాట్స్ కలవు. ✆ 90146 84958, 91333 45292

ప్లాట్లు కొనబడును హరనాథపురం గోమతినగర్ కావేరినగర్ మరియు నెల్లూరు బిట్ I & II సిటీ లేఅవుట్‌లోని ఇల్లు స్థలములు స్పాట్ రిజిస్ట్రేషన్ పద్ధతిలో కొనబడును. ✆ 98483 91166, 96184 09281.

నెల్లూరు నగరంలో ఆధునికంగా నిర్మించబడుచున్న ట్యాంక్ బండ్‌కి దగ్గరలో మరియు కోడూరు బీచ్‌కు ఆనుకొని ఆహ్లాదకరమైన వాతావరణంలో తక్కువ ధరకే ఫామ్ ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. ✆ 97006 22733, 70930 11018

ప్లాట్ కే॥ 2,50వేలు మాత్రమే నెల్లూరు టౌన్‌కి 10 KMలో హైస్కూల్, బ్యాంక్స్, ఇళ్ల మధ్యన 24 గం॥ల రవాణా సౌకర్యంతో కలవు. ప్రతి ప్లాట్ బుకింగ్‌పై బ్యాంకాక్ టూర్. ✆ 88868 88843

TO-LET

20 సం॥రాలుగా నడుపబడుచున్న టైలరింగ్ షాపు బాడుగకు లేదా లీజుకు ఇవ్వబడును. Opp: భవానిశిల్క్స్, మాగుంట లేఅవుట్, నెల్లూరు. టైలర్ షాపులకు మరియు ఆఫీసులకు అనుకూలం. ✆ 95815 68899, 99597 04866

JOBS

Wanted Computer Operator GST, Tally Full Experienced Person. Age: 20 to 28. ✆ 98494 67099

Wanted PP1 Mother, Teacher, English & Hindi for Classes IV to VIII. Note: Preference to Muslim Female Candidates. ✆ 81430 42095

Work from Home. Online Computer Jobs. Just typing words. Earn 6000/- to 15500 PM. Daily payments. ✆ 91003 58988. (Nellore)

Home Loan Marketing Agents, for leading home fin Ltd if Salary or Commission on based in Nellore Dist. If Salary 10K+ Commission. ✆ 99665 78118

కావలిలో మా సెల్‌ఫోన్ షోరూం నందు పనిచేయుటకు సెల్‌ఫోన్ మెకానిక్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. ✆ 70138 58123

SSC, ఇంటర్, డిగ్రీ P/F అయి ఖాళీగా ఉన్న 32 మంది స్త్రీ /పులకు ఉద్యోగాలు, జీ॥ 9,600 + D.A. 3,400 + ఫ్రీ రూమ్. 30 సం॥లోపు వారు సంప్ర॥ సింధు ప్రమోషన్స్, స్టోన్‌హౌస్‌పేట, సాలివీధి, నెల్లూరు. ✆ 78930 43960

హోటల్ నందు **టిఫిన్‌మాస్టర్,** సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

వంటమనిషి కావలెను. నెల్లూరు ప్రకాశ్‌నగర్‌లో పనిచేయుటకు 35 సం॥ల లోపు వయస్సుగల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంటమనిషి కావలెను. జీతం: రూ.8 వేల నుంచి 10వేల వరకు ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ, ఆర్యవైశ్యలు మాత్రమే. సంప్ర॥ ✆ 99495 56556

గ్రీన్‌చిల్లి ఫ్యామిలీ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన వైటర్స్ కావలెను. Add: Near అపోలో హాస్పిటల్, చిల్డ్రన్స్‌పార్క్ రోడ్డు. 94907 64443, 99080 50805

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్స్‌కి లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, ఏజంట్స్ కావలెను. P/F టైం. Sal./ కమీషన్ బేస్. ✆ 94944 86489, 94901 03140.

FACULTY / TEACHERS

Wanted Teachers to Teach Ist Class. Brilliant Childerns Academy, Kasumur (V & Po), Venkatachalam (M). ✆ 93461 62307, 94919 20982

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షే॥త్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రేపు విశ్వహిందూ పరిషత్ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



వేడుకల ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీఆర్సీ మైదానంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నామని వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి మెంటా రామ్మోహనరావు తెలిపారు. పప్పులవీధిలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ ఆహ్వాన పత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడేందుకు శ్రీ కృష్ణుడు జన్మించిన జన్మాష్టమి రోజున విశ్వ హిందూ పరిషత్ ఆవిర్భావం జరిగిందన్నారు. నేడు భారతదేశంపై చైనా దురాక్రమణకు పాల్పడేందుకు చేస్తున్న చర్యలను తిప్పికొట్టేందేందు వారి ఉత్పత్తుల కొనుగోలును మన దేశంలో బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. జన్మాష్టమి వేడుకలలో భాగంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు సంతపేటలోని గుండా ఆంజనేయులు కల్యాణమండపం నుంచి వీఆర్సీ మైదానం వరకు చిన్నారులతో శ్రీ కృష్ణ, గోపిక వేషదారణలో ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రదర్శనలో చిన్నారులను భాగస్వాములను చేసేందుకు నెమలి పించం, పిల్లనగ్రోవి, రిబ్బన్ ఉచితంగా అందిస్తామన్నారు. ముఖ్యఅతిథిగా బొగ్గల కొండ పీఠాధిపతి దిగంబరస్వామి సూర్యప్రకాశానంద శ్రీ నవముఖ దుర్గాదేవి యోగీశ్వర శ్రీ సరస్వతి స్వామివారు పాల్గొంటున్నారన్నారు. ఈ వేడుకలలో పాల్గొని శ్రీకృష్ణలీలలు, శోభాయాత్ర, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు పాదర్తి బాలాజీ, డేగ మల్లారెడ్డి, ఏవీఆర్ మోహనరావు, మిద్దె శ్రీనివాసులు, విశ్వనాథ్, చీనారామ్‌లు పాల్గొన్నారు.

నీరు-ప్రగతి .. నాణ్యత అధోగతి

నెల్లూరు-ఈనాడు, కొడవలూరు- న్యూస్‌టుడే

జిల్లాలో జరుగుతున్న మూడో విడత నీరు-ప్రగతి పనుల్లో కొన్ని చోట్ల నాణ్యత ప్రమాణాలు కానరావడం లేదు. జలవనరులశాఖ అధికారులు,నీటి సంఘాల అధ్యక్షులు కుమ్మక్కవడంతో అడుగడుగునా



రక్షణగోడ నిర్మాణానికి ఉపయోగించిన నాసిరకం కంకర

అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి.పంట కాలువల్లో పూడిక తీత పనులు మంజూరు చేస్తే అడ్డగోలుగా దోచేస్తారనే ఉద్దేశ్యంతో కలెక్టరు ఈసారి జిల్లాలో 90 శాతం కాంక్రీటు పనులు మంజూరు చేశారు. దీంట్లో కచ్చితంగా పనులు చేసినట్లుగా ఫొటోలు సహా ఎంబుక్‌ల్లో నమోదు చేయక తప్పదని గట్టి నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో ఏ కాంక్రీటు పని చూసినా ఏముంది ఇసుక ఎక్కువ, సిమెంట్ తక్కువ అన్నట్లుగా తయారయ్యాయి. అధికార పార్టీల నేతల కబంధహస్తాల్లో చిక్కిన పనుల్లో చూసేందుకు పురోగతి కనిపిస్తున్నా అధికారుల పర్యవేక్షణ కొరవడంతో నాణ్యతా ప్రమాణాలు గాలిలో కలిసిపోయాయి. కాలువల్లో నీళ్లు వదిలితే చాలు వాటి అసలు స్వరూపం బయటపడుతుందనే రైతులు బాహాటంగానే చెబుతున్నారు. దీంతో ఎంతో కాలం రైతులకు ఉపయోగ పడాల్సిన కాంక్రీటు పనులు మూణ్నాళ్ల ముచ్చటగా మారనున్నాయి.

అన్నీ శిథిలాలే.. జిల్లాలో ఎన్నోఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న వంతెనలు, కల్వర్టులు, స్లూయిస్‌లు, షట్టర్ల నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం పూనుకోవడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చేసే పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడంతో అవి ఎన్నాళ్లు ఉంటాయనేది ప్రశ్నార్థకంగా మారింది. పనులకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో ఉన్న నీటి సంఘాల అధ్యక్షులు, అధికారులు నుంచి తగిన సమాచారాన్ని గత ఏడాది సేకరించారు. ఈ మేరకు ప్రభుత్వం పరిశీలించి త్వరిత గతిన పనులు చేయడానికి మూడో విడత నీరు-ప్రగతి పథకం కింద 3,100 పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసింది. తొలుత 2,502 పనులు చేయడానికి రూ. 275.8 కోట్లు మంజూరు చేసింది. వీటిల్లో ఎక్కువగా రూ.10 లక్షలలోపు ఉన్న 2,306 పనులను చేపట్టేందుకు రూ.200 కోట్లను నీటి సంఘాల అధ్యక్షులకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడానికి చర్యలు తీసుకున్నారు. మిగతా రూ.10 నుంచి 50 లక్షల వరకు ఉన్న సుమారు 183 పనులు 62.5 కోట్లను, రూ.50 లక్షల పైన ఉన్న 13 పనులు చేపట్టేందుకు 13.13 కోట్లను మంజూరు చేశారు. అనంతరం మరో 598 పనులు చేయడానికి రూ.40 కోట్లు మంజూరయ్యాయి. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురు చూస్తున్నా . పనులు ఇంకా కొన్నిచోట్ల ప్రారంభం కాకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో అత్యంత డెల్టాప్రాంతమైనా కోవూరు నియోజవర్గంలోని ఐదు మండలాలకు కేవలం రూ.14 కోట్లు మంజూరవగా అల్లూరు, బోగోలు మండలాల్లో అత్యధికంగా సుమారు రూ.70 కోట్ల వరకు నిధులు మంజూరవడంపై చుట్టు పక్కల మండలాల్లోని రైతుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

ఇసుక ఎక్కువ.. సిమెంట్ తక్కువ : అన్నదాతలకు చిరకాలం ఉపయోగ పడాల్సిన నీరు-ప్రగతి పనుల్లో అధికారులు స్థానిక గుత్తేదారులతో కుమ్మక్కవడంతో నాణ్యతకు తిలోదకాలిచ్చారు.దీంతో నిర్మాణాల్లో అడుగడుగునా అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించకుండా ఇసుక ఎక్కువగా కలిపి సిమెంట్‌ను తక్కువగా వేయడం వల్ల కాంక్రీటు కట్టడాలు బలహీనంగా మారాయి. ముఖ్యంగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే తూర్పు, సదరన్, పైడేరు, అల్లూరు ఛానళ్లలో సమీప పొలాల్లోని నీరు చేరేందుకు ఏర్పాటు చేసిన కల్వర్టులు అత్యంత నాసిరకంగా ఉన్నట్లు తెలుస్తోంది. పొలాల్లోని డొంకలోకి వెళ్లేందుకు నిర్మించిన స్లాబ్ కల్వర్టులు కూడా నాసిరకంగా జరిగాయని రైతులు చెప్పడం గమనార్హం. కలుజుల నిర్మాణం , రక్షణ గోడల నిర్మాణాల్లో కూడా నీటి సంఘాల అధ్యక్షులు నిబంధనలకు తిలోదకాలిచ్చారు.

30 శాతం మామూళ్లకే సరి..

జిల్లాలో జలవనరుల శాఖ తీరే వేరు. నీటి సంఘాల అధ్యక్షులు పనులు చేయాలంటే అధికారులకు 30 శాతం వరకు ముడుపులు ముట్టచెప్పాల్సిన పరిస్థితి. దీంతో ఆయా పనులను చూసీచూడనట్లుగా అధికారులు వదిలేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నిర్మాణాలు నాసిరకంగా మారి మూణ్నాళ్లముచ్చటగా తయారవుతున్నట్లు రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. గతంలో నీరు-ప్రగతి కింద జరిగిన కాలువల పూడిక తీత పనుల్లో అవకతవకలు చోటు చేసుకోవడంతో జిల్లా కలెక్టరు ముత్యాలరాజు మూడో విడత కింద 90 శాతం కాంక్రీటు పనులను మంజూరు చేశారు. ఆయనే స్వయంగా అధికారుల నుంచి వాట్సప్ ద్వారా ఫొటోలను తెప్పించుకొని చూస్తున్నారు. దీంతో అధికారులు కూడా పనులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాల్సి రావడంతో పనులు వేగవంతంగా మొదలయ్యాయి. అయితే నాణ్యత ప్రమాణాలు ఎక్కడా కనిపించడం లేదు. అక్టోబర్‌లో ఎలాగూ వర్షాలు పడి వరదలొస్తాయి.ఆ సమయంలో అధికారుల పర్యవేక్షణ అంతగా ఉండదు.. దీంతో పనులు చకాచకా ప్రారంభించి వచ్చినకాడికి దండుకోవచ్చు అని కొందరు గుత్తేదారులు, నీటి సంఘాల అధ్యక్షులు ఉన్నారు. ఇటీవల జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో కూడా ఇరిగేషన్ సీఈ నుంచి జిల్లా అధికారులకు పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై మొట్టికాయలు పడ్డాయి. గుత్తేదారుల్లో మాత్రం చలనం లేకపోవడం గమనార్హం.

నత్త నడకన సా..గుతున్న పనులు

జిల్లాలో మూడోవిడత నీరు-ప్రగతి కింద 3,100 పనులను నీటిసంఘాల ఆధ్వర్యంలో చేయడానికి ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. అయితే వాటిలో ఇప్పటి వరకు కేవలం 630 పనులు మాత్రమే ప్రారంభం కావడం గమనార్హం. ఇంకా కొందరు నీటి సంఘాల అధ్యక్షులు పనులు చేయడానికి అధికారుల వద్ద అగ్రిమెంట్లు పొందకపోవడం వల్ల పనులు ప్రారంభానికి నోచుకోలేదని సమాచారం. మరో వైపు అధికారుల పీడింపులు ఎక్కువగా ఉన్నందునే తాము పనులు చేయడానికి వెనుకడుగు వేయాల్సి వస్తోందని నీటి సంఘాల అధ్యక్షులు వాపోతున్నారు. పైగా కాంక్రీటు పనులు కావడంతో తప్పని సరిగా పనులు చేయాల్సి ఉన్నందున , కొలతల్లో తేడాలు వచ్చినా ఇట్టే దొరికిపోతామనే భయంతో చాలా మంది మీనమేషాలు లెక్కిస్తున్నారు. నెల్లూరు ఇరిగేషన్ సెంట్రల్ డివిజన్ పరిధిలో 20 మండలాల్లో 730 పనులు మంజూరవగా వాటిలో 255 పురోగతిలో ఉన్నాయి. బుచ్చిరెడ్డిపాళెం సబ్‌డివిజన్ పరిధిలోని కొడవలూరు, విడవలూరు మండలాల్లో తప్ప మిగతా నియోజకవర్గాల్లో నీరు-ప్రగతి కింద జరుగుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఉదయగిరి నియోజవర్గంలో 67 చెక్‌డ్యాంలు మంజూరైనా ఇంకా పలుచోట్ల నిర్మాణ పనులు మొదలు కాలేదని రైతులు పేర్కొంటున్నారు.

నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

– కృష్ణమోహన్, ఇరిగేషన్ ఈఈ,నెల్లూరు సెంట్రల్

నీరు-ప్రగతి పథకంలో జరుగుతున్న పనులను ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో ఏఈ, డీఈలతో కలిసి పరిశీలిస్తున్నాం. స్థానిక రైతులను పనులు జరిగే ప్రాంతాలకు పిలిపించి వాటి తీరును అడిగి తెలుసుకుంటున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా లేదా నాణ్యత ప్రమాణాలు లోపించినా నేరుగా తెలియజేస్తే వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటా. అవసరమైతే వారికి బిల్లులను నిలిపివేస్తాం. సిమెంట్ ధరలు పెరిగిపోవడం, సెంట్రింగ్ మేస్త్రీలుదొరక్కపోవడం వల్ల పనుల్లో కొంత జాప్యం చోటుచేసుకుంటోంది.

'ఉప'బరిలో సింహపురి వ్యూహం

(మొదటిపేజీ తరువాయి) అనేక మంది ఉప పోరులో భాగస్వామ్యం వహిస్తున్నారు. బంధుమిత్రుల ద్వారా ప్రచారంలో పాల్గొంటున్నారు.

● నంద్యాల ఉప పోరులో ఘనవిజయమే లక్ష్యంగా తెదేపా కృషి చేస్తోంది. ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాకముందే ఎన్నికల బాధ్యతలను ముఖ్యమంత్రి జిల్లా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణలకు అప్పగించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డికి ప్రత్యేక బాధ్యతలు ఇచ్చారు. వీరు ముగ్గురూ సుమారు 25 రోజులుగా నంద్యాలలోనే మకాం వేశారు. అక్కడే ఉంటూ సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారం, రోడ్డుషో, ఇతర ఎన్నికల ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సోమిరెడ్డి అనుభవాన్ని ఉపయోగిస్తూ.. మంత్రులు, ఎమ్మెల్యేలందర్నీ కలుపుకొని వెళుతున్నారు. మరో మంత్రి నారాయణ సైతం వ్యూహాలకు పదును పెడుతున్నారు. తన వద్ద పనిచేసే నిపుణులైన అనేక మంది మేధావులను కూడా నంద్యాలలో దింపి ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూ ఎన్నికల ప్రచారాన్ని వినూత్నంగా నిర్వహిస్తున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. వీరితోపాటు ఇన్‌ఛార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డికూడా అక్కడే తిష్టవేసి తన సేవలు అందిస్తున్నారు. ఆప్కాబ్ రాష్ట్ర ఛైర్మన్ పాలిశెట్టి, కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, దగదర్తి నుంచి శ్రీనివాసులునాయుడులతోపాటు మండల, నియోజకవర్గ నాయకులు కూడా ఎన్నికల ప్రచారంలో ఉన్నారు.



నంద్యాల ఎన్నికల ప్రచార బహిరంగ సభలో సోమిరెడ్డి తదితరులు

● వైఎస్‌ఆర్‌సీపీ నుంచి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ 35 రోజులుగా నంద్యాలలోనే మకాం వేశారు. అక్కడి ఎన్నికల ప్రచార బాధ్యతలు, జగన్ బహిరంగ సభలు, రోడ్డుషో బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. గ్రామీణం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి కూడా ప్రచార బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వారే కాకుండా జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు కూడా అక్కడ తిష్ట వేశారు.

జిల్లా వ్యాప్తంగా ఆసక్తికర చర్చ.. సుమారు మూడు వారాలకుపైగా రెండు పార్టీలకు చెందిన నాయకులు, ఎమ్మెల్యేలు ఎవరూ జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడం.. వారంతా తీరికలేకుండా నంద్యాలలో ఉంటంతో జిల్లా వ్యాప్తంగా 'గెలుపు'పై ఆసక్తికర చర్చ మాత్రం జరుగుతోంది. ఎందుకంటే ఈ గెలుపు రెండు పార్టీలకు 2019లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై ప్రభావితం చూపే అవకాశాలు కూడా ఉండటమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



ప్రచారంలో వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్

వైసీపీ ఎమ్మెల్యేకు రూ.40 లక్షలు ?

(మొదటిపేజీ తరువాయి) బుకీలకు, పోలీసులకు మధ్యవర్తిగా ఉండి చేతులు మార్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ క్రమంలోనే కృష్ణసింగ్ నుంచి రూ.50 లక్షలకు బేరమాడి చివరికి రూ. 40లక్షలు ఆ ఎమ్మెల్యేకు అందించేలా సెటిల్‌మెంట్ చేశారు. కృష్ణసింగ్ బెంగళూరులోని తన ఓ ప్రైవేటు బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తాన్ని ఓ ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ వివరాలపై పోలీసులవద్ద స్పష్టమైన ఆధారాలున్నా కృష్ణసింగ్ నుంచి కూడా వివరాలను సేకరించి తదుపరి అడుగేయాలని పోలీసులు భావిస్తున్నారు. ఈ రూ. 40లక్షల వ్యవహారాన్ని పోలీసుల విచారణలో కృష్ణసింగ్ అంగీకరించినట్లు సమాచారం. ఈ నగదు సెటిల్‌మెంట్ వివరాలన్నీ ఇటీవల పట్టుబడ్డ బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి నుంచి పోలీసులు రాబట్టినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ● కృష్ణసింగ్ నెల్లూరు, ప్రకాశం, బెంగళూరు, తిరుపతి వంటి పలు ముఖ్యమైన ప్రాంతాల్లో స్థిరాస్తులు, ప్లాట్లు, అపార్టుమెంట్లు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. పలు ప్రైవేటు బ్యాంకుల్లో విలువైన డ్యాక్యుమెంట్లు, నగదు, నగలు కూడా ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. అయితే వాటిని గుర్తించి, సేకరించేందుకు కొన్ని న్యాయపరమైన, బ్యాంకుల నిబంధనలకు సంబంధించిన ఇబ్బందులు ఉండటంతో ఛేదించి చర్యలు తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. ● కృష్ణసింగ్ సన్నిహితుడు, బుకీ అయిన మూలాపేటకు చెందిన షంషీర్ కూడా కీలకమైన సమాచారాన్ని పోలీసులకు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆయన ఇచ్చిన సమాచారం ప్రకారం కొందరు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో క్రికెట్ బెట్టింగ్‌లో రూ.కోట్లల్లో లావాదేవీలు జరిపినట్లు తెలుస్తోంది. ఆయన పెద్ద ఎత్తున ఆస్తులు కూడా కూడబెట్టినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు అంటున్నారు. ఇతను బెట్టింగ్‌తోపాటు గతంలో కొంతకాలం హైటెక్ వ్యభిచారం కూడా నడిపినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయనకు సంబంధించిన ఓ ఖరీదైన ఫోను మూలాపేటకు చెందిన ఓ వ్యక్తి వద్ద ఉందని, అందులో విలువైన సమాచారం ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆ ఫోన్ కోసం ప్రత్యేక పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఇక వైసీపీకి చెందిన అనిల్‌రెడ్డిని కూడా పోలీసులు విచారించారు. మిగతా రమేష్‌కుమార్, వెంకటరమేష్‌లనూ విచారించి పలు కీలకమైన సమాచారాన్ని పోలీసులు సేకరించినట్లు తెలిసింది.

మరో 35 మంది వెలుగులోకి.. ఇప్పటి వరకు వెతుకుతున్న బ్రహ్మానాయుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. మరో 35 మంది బుకీలు, సబ్ బుకీలు ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం పరారీలో ఉన్న శరత్‌చంద్ర అలియాస్ చర, ఆయన కుమారుడు దొరికితే ఈ కథ సుఖాంతం అవుతుందనుకున్న పోలీసులకు తాజాగా మరో 35 మంది బుకీలు, సబ్ బుకీల సమాచారం వెలుగులోకి రావడంతో ఆశ్చర్యానికి గురవుతున్నారు. అత్యధికంగా ప్రతిపక్ష, అధికార పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. వీరంతా బాలాజీ నగర్, వెంకటేశ్వరపురం, వేదాయపాళెం, పొదలకూరురోడ్డు, మూలాపేట, సంతపేట, పెద్దబజారు, చిన్నబజారు, జెండావీధి, గూడూరు, కావలి, సూళ్లూరుపేటలకు చెందిన వారుగా గుర్తించారు.

నవనీత పాఠశాలను సందర్శించిన రాష్ట్రపతి తనయుడు

తూర్పుకనుపూరు(చిల్లకూరు), న్యూస్‌టుడే : చిల్లకూరు మండలంలోని తూర్పుకనుపూరులో కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యాన నిర్వహిస్తున్న నవనీత పాఠశాలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తనయుడు ప్రశాంత్ కోవింద్ సతీసమేతంగా ఆదివారం సందర్శించారు. అక్కడి పాఠశాలలో దాదాపు రెండు గంటలపాటు విద్యార్థులతో గడిపినట్లు సమాచారం. ఇక్కడి పాఠశాలలో కల్పించిన సౌకర్యాలు, చేస్తున్న బోధన తదితర అంశాలపై విద్యార్థులతో ముచ్చటించారు. ఆయన వెంట పోర్టు ప్రతినిధులు శశిధర్, అనీల్ తదితరులున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రపతి తనయుడి పర్యటనను గోప్యంగా ఉంచారు. ఎవరినీ పాఠశాలలోకి అనుమతించలేదు.

తెలుగు రాష్ట్రాల్లో బలమైన శక్తిగా భాజపా

కోట, న్యూస్‌టుడే : తెలుగు రాష్ట్రాల్లో భాజపా బలమైన శక్తిగా ఎదుగుతోందని భాజపా ఏపీ రాష్ట్ర కార్యదర్శి కొమ్మారి కోటేశ్వరరావు పేర్కొన్నారు. కోటలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28, 29, 30వ తేదీల్లో విజయవాడలో భాజపా జాతీయ అధ్యక్షుడు అమీత్‌షా సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఈనెల 19వ తేదీ వరకు భాజపా బృందాలు పర్యటించి ప్రతినిధులను ఎంపిక చేసి పాసులు అందిస్తామన్నారు. భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర పథకాలను ప్రచారం చేయవలసిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్‌బాబు, కోట మండల అధ్యక్షుడు అంబరీష తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర కార్యదర్శి కొమ్మారి కోటేశ్వరరావు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్డ్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO: **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

వేరుసెనగలో ఎర్రగొంగళి పురుగు

ప్రస్తుతం జూన్, జులై మాసాల్లో విత్తిన వేరుసెనగను ఎర్రగొంగళి పురుగులు ఆశించాయి. ఇవి ఒక పొలం నుంచి మరో పొలంలోకి ప్రవేశించి ఆ ప్రాంతంలోని వేరుసెనగను నష్టపరుస్తాయి. రైతులు సామూహికంగా కొన్ని నివారణ చర్యలు చేపడితే ఎర్రగొంగళిని పూర్తిగా అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

రెక్కల పురుగులు: జూన్, జులై నెలల్లో పడే వర్షాలకు భూమిలోని కోశస్థదశ నుంచి బయటకు వస్తాయి. ఈ రెక్కల పురుగులు తెలుపుతో కూడిన లేత గోధుమ రంగులో ఉండి పైరెక్కల అంచున పసుపు చార కల్గి ఉంటాయి. తల్లి రెక్కల పురుగులు ఒక్కొక్కటి దాదాపు వెయ్యికి పైగా పసుపు పచ్చని/తెల్లని గుడ్లను గుంపులు గుంపులుగా వేరుసెనగ ఆకులపై, గడ్డి మొక్కల పైన, కరెంట్ స్తంభాలపైన అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ పెడతాయి.

గొంగళి పురుగు దశ: గొంగళి పురుగు 5 దశలలో పెరిగి పెద్దదవుతుంది. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు పొలంలోని వేరుసెనగ, కంది, అలసంద, జొన్న వంటి పంటలను ఆశించి వాటి పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు ఆకులను, ఈనెలను పూర్తిగా తినేసి కొమ్మలు, మొదళ్లు మాత్రమే మిగులుస్తాయి. గొంగళి పురుగు చివరి దశలో, భూమి లోపలికి వెళ్లి కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో 6-8 నెలలుండి, తదుపరి సంవత్సరం మే, జూన్ నెలల్లో పడే వర్షాలకు రెక్కల పురుగులుగా బయటకు వస్తాయి. వీటిని సకాలంలో నివారించకపోతే పూర్తి పంటను నాశనం చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి.



చేపట్టాల్సిన చర్యలు

★ వర్షం పడిన మరుసటి రోజు రాత్రి 7-10 గంటల మధ్య రైతులు సామూహిక మంటలు వేయడం ద్వారా లేదా దీపపు ఎరలను అమర్చడం ద్వారా రెక్కల పురుగులను నాశనం చేయవచ్చు.

★ గుడ్ల సముదాయాలను అప్పుడే గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులను నాశనం చేయాలి.

★ అలసంద లేదా ఆముదం ఎర పంటలను వేయడం వల్ల ఎర్రగొంగళి పురుగులు వేరుసెనగ కంటే వీటికే ఎక్కువ ఆకర్షింపబడతాయి.

★ గుడ్ల సముదాయం లేదా పిల్ల పురుగులను గమనించిన వెంటనే వేపనూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.

★ జిల్లేడు కొమ్మలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల, పొలం చుట్టూ లోతు సాలు తీసి జిల్లేడు కొమ్మలను ఉంచడం ద్వారా పురుగులు ఆకర్షితమవుతాయి. తర్వాత పురుగులను ఏరి నాశనం చేయవచ్చు.

★ చిన్న గొంగళి పురుగులను గమనించినపుడు పిచికారి చేయడానికి నీటి సదుపాయం లేనట్లయితే, మిథైల్ పారాథియాన్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి.

★ ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి.

విషపు ఎరలు: పురుగుల మీద ఒత్తుగా ఉన్న వెంట్రుకల వల్ల పురుగుల మందు పిచికారి చేసినప్పటికీ అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఈ పరిస్థితిలో విషపు ఎరల ద్వారా ఈ పురుగులను నియంత్రించవచ్చు. వరి తవుడు 10 కిలోలు + బెల్లం ఒక కిలో + ఒక లీటరు క్వినాల్‌ఫాస్ తగినంత నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా చల్లి పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.


– న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ (చిత్తూరు జిల్లా)

పశువుల్లో మందగుది సమస్య

మందగుది(చిలక్కొట్టుడు) సమస్య వల్ల పశువులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ సమస్య ఉంటే వడి వడిగా నడవలేవు. శస్త్రచికిత్స ద్వారా ఈ సమస్య సరిచేయవచ్చు. ఈ సమస్యను తెలంగాణ ప్రాంతంలో దిల్ల, తిమ్మిరి, రాయలసీమలో చిలక్కొట్టుడు, కోస్తాలో మందగుది అని పిలుస్తుంటారు. మందగుది పశువులు పడుకొని లేచి నడిచినపుడు ఈ సమస్య బాగా కనబడుతుంది. నడిచేటప్పుడు కాళ్ల గిట్టలు నేలకు రాసుకొని అరిగిపోతాయి. పాడి పశువుల పాలదిగుబడి తగ్గిపోతుంది. కొంతమంది రైతులు మందగుది ఉన్న పశువులను హీనంగా చూస్తూ అమ్మి వేస్తుంటారు. ఈ సమస్య ఉన్న పశువును పడుకోబెట్టి ఆపరేషన్ చేసి తొడ కాలు భాగాన్ని శుభ్రపరిచి, కీలు భాగంలో గల లిగమెంట్‌ను గుర్తించి, శస్త్రచికిత్స ద్వారా కట్ చేయాలి. ఈ చికిత్స అయిన తరువాత అవసరం అనుకుంటే కట్టువేస్తారు. అవసరమైన మందులు వాడి నయం చేసుకోవచ్చు. శస్త్రచికిత్సను అనుభవం గల వైద్యునితో చేయించాలి. శస్త్రచికిత్స చేసిన పశువులు మామూలుగా నడవగలుగుతాయి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)

పైసలిస్తేనే పథకం లబ్ధి



కనికరంలేని జన్మభూమి కమిటీలు

ప్రేక్షక పాత్రలో అధికారులు, ప్రజాప్రతినిధులు

సంక్షేమ పథకాల లక్ష్యం పక్కదారి

న్యూస్‌టుడే, పెళ్లకూరు

● నాయుడుపేట మండలం నరసారెడ్డికండ్రిగ గ్రామానికి చెందిన మల్లి పులయ్య (ఆధార్ నెంబరు 593652230781) వయస్సు 73. ఇతనికి గతంలో వృద్ధాప్య పింఛను మంజూరైంది. పట్టణానికి ఏడాది కిందట వచ్చారు. ఆ సమయంలో పింఛను రద్దు చేశారు. పట్టణంలో తిరిగి ఇప్పించేందుకు జన్మభూమి కమిటీ సిఫారసు అవసరమని చెప్పారు. పదేపదే దరఖాస్తులిస్తున్నా మంజూరు కాని దుస్థితి. దీంతో విసిగిపోయిన ఆ వృద్ధుడు మిన్నకుండిపోయారు.

● కావలి పట్టణం ట్రంకురోడ్డులో అతని ఇల్లు. వడ్డీకి డబ్బు ఇస్తూ వ్యాపారం చేస్తున్నారు. గత జన్మభూమిలో ఆయనకు తెల్లరేషన్‌కార్డు మంజూరు అయ్యింది. కార్డును పంపిణీ చేస్తూనే అధికారులు ఏమీ అనలేకపోయారు. అదేవిధంగా 30వ వార్డులో సూటూబూటు వేసుకున్న వ్యక్తికి పింఛను మంజూరుకాగా వేదికపైకి ఆయననే పిలిచి ఇవ్వడంచూసి అధికారులు అక్కడా ఏమీ మాట్లాడలేకపోయారు.

● పెళ్లకూరు మండలం కానూరు గ్రామంలో తొలివిడతగా వచ్చిన ఇళ్ల మంజూరుకు కొందరు జన్మభూమి కమిటీ సభ్యులు రూ.2 వేలు లెక్కన వసూలు చేశారు. ఇలా ప్రతి పంచాయతీ నుంచి వసూలు చేసిన నగదులో అప్పట్లో పనిచేసిన ఓ ఏఈకి కొంత సమర్పించారు. మిగిలిన సొమ్ము వీరే ఆరగించారు. చివరికి ప్రతిపాదనలు వెళ్లకపోవడంతో ఒక్క ఇల్లూ మంజూరు చేయలేదు. ఇలా మండలంలో రూ.4 లక్షల మేర వసూలు చేసి పంచుకున్నారు. ఇటీవల పుల్లూరులోనూ ఇదే పరిస్థితి బయట పడింది.

● కావలి పట్టణం క్రిస్టియన్‌పేటలో ఒక వృద్ధురాలు పింఛనుకు అర్హురాలు. గతంలో రూ.200 పింఛను వచ్చేది. అయితే పింఛను రద్దయ్యింది. మళ్లీ నూతన పింఛనుకు అనేకసార్లు దరఖాస్తుచేసుకున్నా అధికారులు ఏమీ చేయలేకపోయారు. ఆ వార్డుకు కేటాయించిన పింఛన్లు జన్మభూమి కమిటీ వారు సూచించినవారికే మంజూరు కావడంతో ఆమె ఇప్పటికీ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉంది.

● విడవలూరు గ్రామానికి చెందిన తాటిపర్తి సుధాకర్ అనే జన్మభూమి కమిటీ సభ్యుడు తన పేరుతో ఎన్టీఆర్ గృహాన్ని అక్రమంగా మంజూరు చేయించుకొని దుకాణ సముదాయం నిర్మాణం చేపట్టారు.దీంతో ఆయన అక్రమాలను ఎదిరించలేక తలొగ్గిన గృహనిర్మాణశాఖాధికారిని కలెక్టరు ఇటీవల సస్పెండ్ చేశారు.

● కొడవలూరు మండలంలో మూడు గ్రామాలకు చెందిన జన్మభూమి కమిటీ సభ్యులు బ్యాంకు మేనేజర్లతో కుమ్మక్కై తమ పరిధిలోని పలువురు గిరిజనులకు రూ.లక్ష చొప్పున రాయితీ రుణాలను మంజూరు చేయించారు.వాటిల్లో లబ్ధిదారులకు రూ.10వేల నుంచి 20 వేల వరకు అందించి మిగతాది దిగమింగారు.

● కోవూరు మండలంలో కూడా రుణాలు కావాలంటే సగం జన్మభూమి కమిటీలకు ,సగం లబ్ధిదారులకు అన్నట్లుగా ప్రచారం సాగుతోంది. పింఛన్ల మంజూరు కోసం రూ.1000 నుంచి రూ.3వేల వరకు మందుగానే వృద్ధులు సభ్యులకు చెల్లించాల్సి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు.

● గూడూరు మండలంలో అభివృద్ధి పనులకు, పింఛన్లు, పక్కాగృహాల మంజూరుకు జన్మభూమి కమిటీ ప్రతినిధులు కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. కమీషను అడుగుతున్నారు. ఈ నేపథ్యంలోనే పనులు చేయడంలో జాప్యం జరుగుతోంది.

ప్రభుత్వం ఒకటి తలిస్తే జన్మభూమి కమిటీలు మరొకటి చేస్తున్నాయి. అర్హులైన ప్రతి వ్యక్తికి లబ్ధి చేకూరాలని ఇందు కోసం గ్రామస్థాయిలో ఓ కమిటీ ద్వారా పథకాలు అమలు చేయాలని జన్మభూమి కమిటీలను తెదేపా ప్రభుత్వం తీసుకొచ్చింది. సంక్షేమ పథకాల అమల్లో కమిటీల తీరు విమర్శలకు దారితీస్తోంది. ఇందులో సభ్యులు అధికార పార్టీకి చెందిన వారు కావడంతో చెలరేగుతున్నారు. ప్రభుత్వం సదుద్దేశ్యంతో ఏర్పాటు చేయగా లక్ష్యాన్ని సభ్యులు పక్కదారి పట్టించే చర్యలకు పూనుకున్నారు. కమిటీల తీరుతెన్నులపై టాస్క్‌ఫోర్సు కథనం.

ప్రభుత్వ పథకాల అమల్లో జన్మభూమి కమిటీల తీరుతో లక్ష్యం పక్కదారి పడుతోంది. అర్హులకు కాకుండా అనర్హులకు మేలు చేస్తున్న పరిస్థితి చాలా చోట్ల ఉంది. పథకాలు పేదలకు సక్రమంగా అందించాలని భావిస్తే సభ్యులు వక్ర బుద్ధితో దండుడు కార్యక్రమంగా తయారైంది. సామాజిక భద్రత పింఛన్ల నుంచి పక్కా ఇళ్ల వరకు వారు ప్రతి పనికీ వసూలు చేస్తున్నారు. మూడు నెలల పింఛన్ మాకివ్వు ఆ మూడు నెలలు రాకుంటే ఏం చేస్తారు. ఇలా పింఛను మంజూరైనా రెండు నుంచి మూడు నెలల వరకు వీరే తీసుకుంటున్న పరిస్థితులు చాలా చోట్ల ఉన్నాయి. అదే విధంగా పక్కా ఇళ్ల మంజూరు సమయంలో రూ. 2 వేల నుంచి 5 వేల వరకు గుంజుతున్నారు. అనుమతి లేనిదే మంజూరుకు అవకాశం లేకపోవడంతో ఇలా జరుగుతోంది. ఎంపిక తర్వాత అనర్హులను తొలగించే పరిస్థితి అధికారులకు ఉన్నా తమకెందుకన్నట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో 931 గ్రామస్థాయి కమిటీలున్నాయి.వీటికి ఏడు పురపాలక సంఘాల్లో కమిటీలు అదనం. ఆయా పురపాలక సంఘాల్లోని వార్డు ల్లో కమిటీలను ఏర్పాటు చేశారు. పంచాయతీలు, వార్డుల్లోని ప్రతి పనికి సభ్యుల అనుమతి తీసుకోవాల్సి వస్తోంది. లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నా ఆ తర్వాత ఎంపిక సమయంలో జాబితాకు జన్మభూమి కమిటీల సంతకాలు చేయవలసి ఉంది. తర్వాత మాత్రమే ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేస్తోంది. దీన్ని ఆసరా చేసుకున్న చోటామోటా నాయకులు చెలరేగుతున్నారు. సామాన్యుల నుంచి దండుకుంటున్నారు. పైసలిస్తేనే పథకం లబ్ధి వస్తోందని బరితెగించి చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితి అటు పట్టణాలతోపాటు, ఇటు గ్రామీణ ప్రాంతాల్లో ఉంది.



విడవలూరులో ఎన్టీఆర్ గృహాన్ని దుకాణ సముదాయంగా నిర్మించుకున్న దృశ్యం(పాతచిత్రం)



కక్కుర్తి కమిటీలు

నిరుపేదలు, అమాయకులు, నిలువ నీడలేని వారు, కాటికి కాళ్లారజాపిన వారిని సైతం కమిటీలు వదలడంలేదు. రద్దు చేయడం ఆ తర్వాత మంజూరు చేయిస్తామని చెప్పడం ఏంతో కొంత ఇచ్చుకోవాల్సి వస్తోందని, ఆన్‌లైన్ చేయడానికి, అధికారులకు ఇవ్వడానికి ఇలా అనేక సాకులు చూపి వసూలు చేస్తున్న పరిస్థితి. ఇందుకు అధికారులు అడ్డు చెప్పలేక పోతున్నారు.

గ్రామ సభలను పట్టించుకోరు

వాస్తవంగా గ్రామంలో సభ ఏర్పాటు చేసిన తర్వాత లబ్ధిదారుల ఎంపిక చేపట్టాల్సి ఉంది. ఇలాంటి సభలు జరుగుతున్నది ఏ కొన్నిచోట్ల మాత్రమే. గ్రామసభ సర్పంచి అధ్యక్షత జరగాల్సి ఉంది. ఆ సమయంలో కమిటీ సభ్యులు హాజరై లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని క్రోడీకరించి ప్రాధాన్యక్రమంలో మంజూరుకు సిఫారసు చేయాల్సి ఉంది. ఇలా కాకుండా వారికి అనుకూలమైన వ్యక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇలా వస్తున్న వారినీ వదలకపోవడం గమనార్హం. లబ్ధిదారుల కూడా ఏమీ చేయలేక ఇచ్చేస్తున్నారు. మళ్లీ విషయం బయట చెబితే మీ ఇష్టం పథకం రద్దవుతుందని హెచ్చరికలు చేస్తున్న పరిస్థితులు చాలా చోట్ల ఉన్నాయి.

పింఛన్లు, రాయితీ రుణాల్లో వసూళ్లు

కావలి : కావలి నియోజకవర్గంలోని జన్మభూమి కమిటీల ద్వారా అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోంది. పింఛన్లు, రేషన్‌కార్డులు, రాయితీ రుణాలు పంపిణీలో వీరి పాత్ర అధికంగా ఉంది. పింఛన్లు, రుణాల విషయంలో మంజూరు చేయిస్తామని డబ్బు కూడా వసూలు చేసిన సంఘటనలు ఉన్నాయి. కౌన్సిలర్లు, సర్పంచులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు జన్మభూమి కమిటీలవల్ల గ్రామాల్లో ప్రాధాన్యతను కోల్పోయారు. పంచాయతీలోని జన్మభూమి కమిటీకి ఛైర్మన్‌గా సర్పంచి ఉన్నా నిర్ణయాలన్నీ కమిటీ సభ్యులే తీసుకుని సంతకాలుపెట్టే పరిస్థితి నెలకొంది.

సిఫార్సులదే పై చేయి

కోట : గూడూరు నియోజకవర్గంలోని కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, చిట్టమూరు, వాకాడు మండలాల్లో ఉన్న పలు పంచాయతీల జన్మభూమి కమిటీల ప్రతినిధులు సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులకు అందించడం లేదు. కేవలం తెదేపా అనుచరులకు, నాయకులు సిఫార్సు చేసిన వారికి, ముడుపులు ఇచ్చిన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు.

ఓడరేవును సందర్శించిన మంత్రి

కృష్ణపట్నంపోర్టు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆదివారం కృష్ణపట్నం ఓడరేవును సందర్శించారు. రేవులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. స్థానిక ప్రతినిధులతో వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఉదయం మంత్రి పోర్టు నుంచి తిరుమలకు బయలుదేరి వెళ్లనున్నట్లు రేవు అధికారులు తెలిపారు.

680 మెగావాట్ల విద్యుదుత్పత్తి

నేలటూరు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: నేలటూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ కేంద్రం తొలి యూనిట్‌లో ఆదివారం 680మెగావాట్ల విద్యుదుత్పత్తి జరిగింది. రెండో యూనిట్ వోవరాయిలింగ్ పనులు పూర్తవుతున్నాయని స్థానిక అధికారులు తెలిపారు. మూడు రోజుల్లో యూనిట్‌ను పవర్ గ్రిడ్‌కు అనుసంధానించనున్నట్లు చెప్పారు. గ్రిడ్ ఆదేశాల మేరకు డిమాండ్‌ను బట్టి విద్యుదుత్పత్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తాటిపర్తిపాళెంలో పిడుగులు

తాటిపర్తిపాళెం(వెంకటాచలం), న్యూస్‌టుడే: వెంకటాచలం మండలంలోని తాటిపర్తిపాళెం గ్రామంలో ఆదివారం రెండు చోట్ల పిడుగులు పడటంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. మధ్యాహ్నం 12.30 సమయంలో చిన్న పాటి వర్షంతోపాటు ఉరుములు, మెరుపులు వచ్చాయి. అదే సమయంలో రెప్ప పాటులో ఓ తాటిచెట్టు, ట్రాన్స్‌ఫార్మర్‌పై ఒకే సమయంలో పిడుగులు పడ్డాయి. ఆ సమయంలో సమీపంలో ఉన్న ప్రజలు ఆందోళనలతో పరుగులు తీశారు. పిడుగుపాటుకు తాటిచెట్టు కొంత వరకూ కాలిపోగా, ట్రాన్స్‌ఫార్మర్ కూడా కాలి పోయింది. ఈ సమయంలో వాడకంలో ఉన్న సుమారు 36 టీవీలు, 9 రిఫ్రిజిరేటర్‌లు, 30 ఫ్యాన్లు కాలిపోయాయి. సుమారు రూ.ఆరు లక్షలకు పైగా నష్టం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

రెవెన్యూ సహాయకుల సమావేశం విజయవంతానికి పిలుపు

వ్యవసాయం, న్యూస్‌టుడే: నెల్లూరులో ఈనెల 20వ తేదీన జరిగే గ్రామరెవెన్యూ సహాయకుల జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేసేందుకు రెవెన్యూ ఉద్యోగులంతా తమవంతు పాత్ర పోషించాలని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం నరసింహులు, అల్లంపాటి పెంచలరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యాలయంలో ఆ అసోసియేషన్ జిల్లా సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికల సమయంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో అర్హులైన ఉద్యోగులందరికి ఇళ్లస్థలాలు వచ్చేందుకు కృషిచేశామని అందుకు అవసరమైన కార్యాచరణ చేపడుతున్నామన్నారు. ఇటీవల జరిగిన రెవెన్యూ ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో వివిధ మండలాల్లోని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ యూనిట్లలోని సభ్యుల పోస్టులు ఖాళీ అయ్యాయని, వాటి భర్తీ చేయించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 9వ తేది జిల్లాలో నిర్వహించనున్న ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్రంలోని 13 జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసిషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు చొప్పా రవీంద్రబాబు, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.

☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.

☆ కరెన్సీ జారీకీ రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.

☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.

☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేదీ: 18 ఆగస్టు

వెబ్‌సైట్: www.tgtwgurukulam.telangana.gov.in

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: A ≤ R ≤ N = G ≥ T > S
Conclusions: I. A < S II. A = S

(2 - 3):
Statements: C > R ≤ E = T; R < Y; U ≥ E

2. Conclusions: I. C > Y II. U ≥ Y

3. Conclusions: I. U ≥ R II. T ≤ U

(4-5):
Statements: P ≥ R = B ≤ S; C ≤ B > Z

4. Conclusions: I. Z = P II. S ≤ Z

5. Conclusions: I. C < S II. C = S

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

అక్రమాలపై సాంకేతిక అస్త్రం

పూడికతీత పనుల్లో కాకి లెక్కలకు చెల్లుచీటీ ❖ ప్రత్యేక యాప్‌తో సీఎం డ్యాష్‌బోర్డుకు సమాచారం

గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక అస్త్రాలను సంధిస్తోంది. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు రూ. కోట్లలో ఖర్చు పెడుతోంది. అయినా గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. డ్రైనేజీలు, మంచినీటి పథకాలు, రహదారులపై చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రభుత్వం పారిశుద్ధ్యం కోసం నిధులు వెచ్చిస్తున్న ప్రతి పనిలోనూ సిబ్బంది చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. కాకి లెక్కలతో నిధులను దిగమింగుతున్నారు. నిధులు కరిగిపోతుండగా పారిశుద్ధ్య సమస్య మాత్రం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా తయారైంది. ప్రభుత్వం ఎన్ని మార్పులు చేసినా వాటిని అరికట్టలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో అక్రమార్కుల ఆట కట్టించేందుకు ప్రభుత్వం సాంకేతిక అస్త్రాలను సంధిస్తోంది.



పీఆర్ఐఎస్ఏపీ వెబ్‌సైట్

న్యూస్‌టుడే, దుత్తలూరు

జిల్లాలో మొత్తం 940 పంచాయతీలున్నాయి. 2,286 ఆవాస గ్రామాలున్నాయి. వీటికి ప్రతి ఏటా ఆర్థిక సంఘం నిధులు పుష్కలంగా వస్తున్నాయి. ఈ నిధులతో పంచాయతీ పాలకులు, సిబ్బంది గ్రామాల్లో ఎక్కడా పారిశుద్ధ్యం లోపించకుండా అవసరమైన నిధులను వెచ్చించి పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలి. కానీ పాలకులు, సిబ్బంది పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు కాకి లెక్కలు చూపిస్తూ.. నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య అపరిష్కృతంగా ఉండిపోయి ప్రజలను తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. దీని ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించుకుని అక్రమాలను కట్టడి చేయాలని నిర్ణయించింది. పల్లెల్లో పారిశుద్ధ్య పనులు ఈ యాప్ ద్వారానే జరగాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

యాప్‌తో ఇలా..

పంచాయతీల్లో మురుగు కాలువల్లో పూడిత తీశామని పాలకులు కాకి లెక్కలు చూపించి నిధులను కాజేస్తుండటంతో.. ఇక నుంచి నిధులను పక్కాగా ఖర్చు చేయించేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టింది. ఈ పనుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా పీఆర్ఐఎస్ఏపీ పేరుతో ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ఇక నుంచి 150 గృహాల నుంచి 200 గృహాల వరకు ఒక బ్లాక్‌గా నిర్ణయిస్తారు. మేజర్ పంచాయతీల్లో సుమారు 20 నుంచి 25 బ్లాకులు ఉంటాయి. ఇందులో దూరంతోపాటు వెడల్పును సిబ్బంది లెక్కలు వేయాల్సి ఉంటుంది. ఈ వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. పూడికతీతకు ముందు, పనులు ముగిసిన అనంతరం ఫొటోలు తీసి యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ముఖ్యమంత్రి డ్యాష్‌బోర్డుకు సమాచారం

గ్రామాల్లోని మురుగు కాలువల్లో చేపట్టే పూడికతీత పనులను చాయాచిత్రాలు తీసి వాటిని యాప్‌లో అప్‌లోడ్ చేస్తే నేరుగా ముఖ్యమంత్రి డ్యాష్‌బోర్డుకు సమాచారం చేరుతుంది. పంచాయతీ పాలకులు, సిబ్బంది మురుగు కాలువల్లో పనులు చేసి తిరిగి ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. స్థానిక సిబ్బంది పనులు సక్రమంగా చేయలేదని, ఫొటోలు పంపితే సంబంధిత పంచాయతీ సిబ్బందిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. పనులు చేయకుండా చేసినట్లు కాకి లెక్కలు చూపించడానికి వీలుండదు. పనులు నిర్వహించిన ప్రాంతంలో ఇళ్ల యజమానుల చరవాణులకు సంబంధిత శాఖ ఉన్నతాధికారుల నుంచి ఫోన్ చేసి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పరిస్థితిపై వివరాలు సేకరిస్తారు. స్థానికులు సక్రమంగా పూడికతీత పనులు నిర్వహించలేదని చెబితే సంబంధిత అధికారులపై తగిన చర్యలు చేపడతారు. గతంలో చేసే పనులకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించడంతో ప్రజలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక గ్రామాల్లోని మురుగు కాలువల్లో పాలకులు, పంచాయతీ సిబ్బంది వాళ్ల ఇష్టారాజ్యంగా కాకుండా కచ్చితంగా పనులు చేపడతారని ప్రజలు భావిస్తున్నారు. ఈ యాప్‌ను పక్కాగా అమలు చేస్తే గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా ఉంటుందని చెబుతున్నారు.

ప్రతి పని యాప్‌లో నమోదు:

నరసింహారావు, ఎంపీడీవో, దుత్తలూరు



గ్రామంలో ఎక్కడ పారిశుద్ధ్య పనులు నిర్వహించినా సక్రమంగా యాప్‌లో నమోదు చేస్తున్నాం. ఆయా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా పాలకులు, పంచాయతీ సిబ్బందితో తగిన చర్యలు చేపడుతున్నాం. గ్రామాల్లో మురుగు కాలువల్లో, మంచినీటి పథకాల వద్ద దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.


బండకిందపల్లిలో డ్రైనేజీ లేని రహదారి


చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజీ

అవధుల్లేని ఆనందం

వరుసగా నాలుగు రోజుల సెలవులు. ఇంకేముంది పిల్లల నుంచి పెద్దల వరకు పండుగే. పాఠశాలలు, కళాశాలల నుంచి పిల్లలు, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేసేవారు.. ఇలా అందరికీ సెలవులు కలిసి రావడంతో సరదా సరదాగా గడుపుతున్నారు. ఆదివారం నగరంలోని హోటళ్లు, పార్కులు, మాల్స్ వద్ద కుటుంబాలతో హాయిగా గడిపారు. యువకులు, యువతుల సందడికి అవధుల్లేకుండా పోయింది. మైపాడు, కోడూరు బీచ్‌ల్లో సముద్రస్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఇది ఇలా ఉండగా.. ఆగస్టు 15 వేడుకల్లో భాగంగా కొంతమంది చిన్నారులు తమ బడుల్లో రంగుల కాగితాలు అంటిస్తూ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

- ఈనాడు, నెల్లూరు


నగరంలోని ఓ మాల్ నుంచి వస్తున్న యువతులు



సెల్ఫీ దిగుతూ..


మైపాడు తీరాన సందడే సందడి


ఆగస్టు 15 వేడుకలకు రంగు కాగితాలు సిద్ధం చేస్తున్న విద్యార్థులు


దర్గా పార్కులో సంభాషణల్లో యువకుల బిజీ


పార్కులో కుటుంబ సభ్యుల సందడి

పాఠశాల అభివృద్ధికి కృషి


విగ్రహావిష్కరణలో పాల్గొన్న దాత కుటుంబికులు

జడదేవి (వరికుంటపాడు), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధితోపాటు పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నామని దాత కుటుంబీకులు కర్నాటి మాలకొండయ్య తెలిపారు. వరికుంటపాడు మండలం జడదేవి ప్రాథమిక పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన కర్నాటి మాలకొండయ్య, రాజ్యలక్ష్మి, తళ్ళిశెట్టి నాగయ్య, రాజేశ్వరిల సౌజన్యంతో సుమారు రూ.50 వేలతో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని దాత కుటుంబీకులు గుంటూరి కేశవలనాయుడు, పద్మజ దంపతులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేశవలనాయుడు మాట్లాడుతూ తన మామ కర్నాటి మాలకొండయ్య, రాజ్యలక్ష్మి పాఠశాలను నిర్మించడంతో పాటు ప్రహరీ, ముఖద్వారాన్ని ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలోని బస్టాండు కూడలిలో బస్ షెల్టరును కూడా నిర్మించారన్నారు. పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని నెలకొల్పాలన్న ఆయన ఆశయాన్ని నెరవేర్చామన్నారు. ఇంకా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. గుర్రం బ్రహ్మయ్య, కర్నాటి కొండలరావు, గుర్రం గోపి, కర్నాటి నాగయ్య, తళ్ళిశెట్టి బ్రహ్మనాయుడు, తళ్ళిశెట్టి శేఖర్, గుర్రం బ్రహ్మచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మున్నా దామోదరరావు, ఉపాధ్యాయురాలు కె. హేమలత పాల్గొన్నారు.

సెలవుదినాల్లో తరగతులపై ఆగ్రహం


విద్యార్థులను బయటకు పంపుతున్న విద్యార్థి సంఘనేతలు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: సెలవుదినాల్లో విద్యార్థులను ప్రశాంతంగా ఉండనివ్వకుండా పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు తరగతులను నిర్వహించడం దారుణమని ఏపీ ప్రత్యేక హోదా జేఏసీ కన్వీనర్ అంజయ్య పేర్కొన్నారు. ఆదివారం నగరంలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలను విద్యార్థి సంఘనేతలతో సందర్శించారు. పలు కళాశాలల్లో తరగతులు నిర్వహించడంతో విద్యార్థి సంఘనేతల ఆగ్రహించి విద్యార్థులను ఇళ్లకు పంపివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్నా జిల్లా విద్యాశాఖాధికారి, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐవోలు పట్టించుకోవడంలేదని తెలిపారు. విద్యార్థులు సెలవులను ఆనందంగా గడిపేందుకు వారికి మంచి వాతావరం కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన సెలవుల్లో తరగతులు నిర్వహించినట్లయితే 9866484286 నెంబర్‌కు తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసంఘ నేతలు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో భద్రత ఎంత..?

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పేదలకు పెద్ద దిక్కు.. జిల్లా నలుమూలల నుంచి పేద రోగులు ఎక్కువగా ఈ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతుంటారు. అయితే ఇటీవల కాలంలో వైద్యసేవలు పట్టు తప్పుతున్నాయి. వైద్యుల నిర్లక్ష్యంతో ఇప్పటికే పలు సంఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 30 మంది చిన్నారులు చనిపోయిన విషయం విదితమే. ఆసుపత్రి నిర్వహణ లోపం, ముందుచూపు లేకపోవడమే చిన్నారుల మృతికి కారణమైంది. అయితే మన జీజీహెచ్‌లోనూ ఇటీవల వైద్యసేవలు అందడంలో నిర్లక్ష్యపు జాడలు కనిపిస్తున్నాయి. సమయానికి వైద్యం అందక కలువాయికి చెందిన సుబ్బరాయుడు అనే వ్యక్తి చనిపోయాడు. ఇలాంటి నిర్లక్ష్యపు సంఘటనలకు జీజీహెచ్ వేదికగా మారుతోంది. ఉత్తరప్రదేశ్ ఘటన నేపథ్యంలో ఇక్కడ చికిత్స పొందుతున్న రోగులకు భద్రత ఎంత.. అనేది పరిశీలిస్తే..!



ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్న రోగులు

- ఉత్తరప్రదేశ్ ఘటన మేల్కొలుపు
- ఆసుపత్రిలో పాలనాపరమైన లోపాలు
- జాగ్రత్త వహించకపోతే అవే పరిణామాలు
- ముందస్తు చర్యలే శ్రీరామరక్ష



ప్రసూతి కేంద్రం

నెల్లూరు(వైద్యం), న్యూస్‌టుడే : జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి 750 పడకల సామర్థ్యం కలిగి ఉంది. పాత ఆసుపత్రిలో 450 పడకలు, ప్రసూతి కేంద్రంలో 240 పడకలు ఉన్నాయి. నిత్యం 1200 మంది వరకూ రోగుల ఓపీ ఉంటోంది. ఆసుపత్రిలో రోజుకు దాదాపు 100 మందికిపైగా రోగులు చేరుతున్నారు. ప్రసూతి కేంద్రంలో పురిటి బిడ్డలు, చిన్నారులకు వైద్యసేవలు అందుతున్నాయి. అత్యవసర సమయాల్లో చిన్నారులకు ఆక్సిజన్(ప్రాణ వాయువు) అవసరం నెలకొంది. డయాలసిస్ యూనిట్‌లో రక్తం మార్చుకొనే వారిలో కొంతమందికి ఆక్సిజన్ సరఫరా అవసరమవుతోంది. రోజుకు 20 మందికి పైగా డయాలసిస్ ప్రక్రియ జరుగుతోంది. ఈ క్రమంలో ఆక్సిజన్ సరఫరా ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ ఏమాత్రం అశ్రద్ధవహించి సరఫరా ఆగిపోయినా.. ఇక్కడ ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి.

నిర్లక్ష్యం తగదు..

ఎంతో మంది పేద రోగులకు నిలయంగా మారుతున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే వైద్యులను దేవుళ్లుగా చూస్తున్నారు. అయితే పలుసార్లు జరిగిన ఘటనల వలన ఆసుపత్రికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంది. ఎంతో నైపుణ్యం ఉన్న వైద్యులు ఇక్కడ ఉన్నారు. కానీ కేవలం వైద్యసేవల్లో పలుసార్లు కనిపించే నిర్లక్ష్యపు విధులు వల్లే ఇబ్బందులు వస్తున్నాయి. నిర్లక్ష్యాన్ని పక్కనబెట్టి.. విధులను సక్రమంగా నిర్వహిస్తే.. ఆసుపత్రికి మంచి పేరు వస్తుంది.

ఇదీ పరిస్థితి

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పెద్దవి(20 లీటర్లు) సామర్థ్యం ఉన్న ఆక్సిజన్ సిలిండర్లు 58, చిన్నవి(8 లీటర్లు) సామర్థ్యం ఉన్నవి 90 సిలిండర్లు ఉన్నాయి. మొత్తం 148 సిలిండర్లు ఇక్కడ ఉపయోగంలో ఉన్నాయి. రోజుకు 40 సిలిండర్లు అయిపోతుంటాయి. ప్రసూతి కేంద్రంలో ప్రతి నిత్యం 20 వరకూ సిలిండర్లు అవసరం ఉంటుంది.
- ఆక్సిజన్ సిలిండర్ల కోసమే.. నెలకు రూ.3 లక్షలు వరకూ ఖర్చు చేస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ లెక్కన ఏడాదికి దాదాపు .రూ.42 లక్షల వరకూ వీటికి ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుతానికి రోజుకు 40 సిలిండర్లు ఖర్చు అవుతున్నాయి. ఇవికాక. నిల్వగా 20 సిలిండర్లు ఉంటున్నాయని తెలిపారు. అయితే టపాసుల పేలుళ్లు, ఇతరత్రా ప్రమాదాలు జరిగిన సమయాల్లో ఎక్కువ మందికి ఆక్సిజన్ అందించాల్సి వస్తే.. మాత్రం పరిస్థితి విషమంగా మారే అవకాశాలు ఉన్నాయి.
- ఈ సిలిండర్లు అన్ని పాత ఆసుపత్రి స్థాయికి తగ్గట్టే ఉన్నాయి. ప్రస్తుతం ఆసుపత్రిని 750 పడకలకు పెంచారు. ఈ క్రమంలో సిలిండర్ల సంఖ్య పెంచాల్సి ఉంది. కానీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు.
- ఆసుపత్రిలో ప్రస్తుతం వైద్యులు సమయపాలన పాటించకపోడం, గైర్హాజరు అవడం వంటి పరిస్థితులు వెంటాడుతున్నాయి. ప్రసూతి కేంద్రంలో వైద్యులు సంఖ్య కూడా తక్కువగానే ఉంది. దీని వల్ల అత్యవసర కాన్పులు చేయాల్సి క్రమంలో ఉన్న వైద్యులపై ఒత్తిడి పడుతోంది. ఈ క్రమంలో చిన్నారులను పరీక్షించే వైద్యుల సంఖ్య పెంచాల్సి ఉంది.



మహిళకు అత్యవసర వైద్యం అందిస్తున్న దృశ్యం

ఇంటికి తాళం వేస్తే.. సమాచారమందించండి ఎస్పీ

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : ఇంటికి తాళం వేసి బయట ప్రాంతాలకు వెళ్లే వారు యాప్ ద్వారా మాకు సమాచారమందిస్తే భద్రత కల్పిస్తామని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ వ్యవస్థ నెల్లూరులో అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఎస్పీ ఆదివారం పోలీసు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. డీజీపీ సాంబశివరావు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పద్ధతిని ప్రవేశపెడుతున్నారన్నారు. స్మార్ట్ ఫోన్లు కలిగిన ప్రతి ఒక్కరూ ఎల్‌హెచ్‌ఎంఎస్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తమ పేరు, చిరునామా నమోదు చేసుకోవాలన్నారు. రెండు, మూడు రోజుల్లో అధికారికంగా యాప్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. తొలుత ఈ విధానాన్ని నెల్లూరు నగర, గ్రామీణ పోలీసుస్టేషన్ల పరిధిలో తీసుకొస్తున్నామని, అనంతరం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వ్యవస్థకు నోడల్ అధికారి సీసీఎస్ సీఐ బాజీజాన్ సైదాను నియమించామన్నారు. ఈ యాప్ పనిచేసే విధానాన్ని డెమో వివరించారు. వ్యక్తిలో ఉండే థర్మల్ రేడియేషన్స్‌తో సీసీ కెమెరా పని చేస్తుందన్నారు. ఈ వ్యవస్థను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫలితంగా దొంగతనాలను అరికట్టవచ్చన్నారు. భద్రత వ్యవస్థ ఉన్న గ్యాడ్జెట్స్, యాప్స్, ఇతర సౌకర్యాలపై త్వరలో నెల్లూరు ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా 94910 85285, 94407 96305, 94407 96310 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ విధానాలపై గోడ ప్రతులు ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ శరత్‌బాబు, నగర ఇన్‌ఛార్జి డీఎస్పీ బాలసుందరం తదితరులు పాల్గొన్నారు.

తగ్గేది లేదన్నారు..!

అధిక ఛార్జీలు వసూలు చేస్తే సహించేది లేదు. కఠినచర్యలు తీసుకుంటాం. సాధారణ రోజుల్లో అలా పెంచరాదు. ఇది నిబంధనలకు విరుద్ధం. శనివారం మేం స్వయంగా ప్రైవేటు ట్రావెల్స్‌ను పరిశీలించాం. ఆ పరిస్థితి ఎక్కడా లేదు. ఎవరైనా మా దృష్టికి తెస్తే ఊరుకోం..

- ఎన్.శివరామ్ ప్రసాద్, జిల్లా ఉప రవాణా కమిషనర్

దోచుకుంటున్నారు..

మామూలు రోజుల కన్నా వీరబాదుడు బాదేస్తున్నారు. ఏసీ స్లీపర్ బస్సుకు రూ. 800, ఏసీ సీట్ బస్సుకు రూ.400, నాన్ ఏసీ బస్సుకు రూ.300 చొప్పున అదనంగా వసూలు చేశారు. ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. ముందుకు వెళితే నుయ్యి.. వెనకు వెళితే గొయ్యి అన్న చందంగా మారింది ప్రయాణికుల పరిస్థితి.

ఆర్టీసీ రూటే వేరు..

ఇంత రద్దీ రోజుల్లోనూ ఆర్టీసీ స్పందన శూన్యం. కనీసం ఒక్క అదనపు బస్సు వేసి ప్రయాణికులకు దగ్గరైంది లేదు. ఆదుకున్నది అంతకన్నా లేదు.

ఉప కమిషనర్‌గారూ.. ఇప్పుడేమంటారు..!

- ప్రయాణికులపై ప్రైవేటు ట్రావెల్స్ వీరబాదుడు
- నాన్ ఏసీ బస్సుకు రూ.300, ఏసీ స్లీపర్‌కు రూ.800పైనే వసూలు

న్యూస్‌టుడే, నెల్లూరు (రవాణా)

నాలుగు రోజులు సెలవులు వచ్చాయ్.. తమ ఊరికి వెళ్లి అమ్మానాన్న, బంధువులతో హాయిగా గడుపుదామనుకుని ఆర్టీసీ డిపోకు వెళ్లిన ప్రయాణికులు.. ఛార్జీల మోత చూసి వామ్మో.. అంటూ విస్తుపోతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు జిల్లాలో వేలసంఖ్యలోనే ఉంటారు. వీరందరూ సెలవుల దృష్ట్యా రైళ్లు, బస్సుల ద్వారా తమ ఊళ్లకు వెళుతున్నారు. ఈ నెలలో 12 నుంచి 15వ తేదీ (12న రెండో శనివారం, 13న ఆదివారం, 14 కృష్ణాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సవం) వరకు నాలుగు రోజులు సెలవులు వచ్చాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ముందుచూపుతో కొంత మంది హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, బెంగళూరు వంటి దూర ప్రాంతాలకు రైళ్లలో రిజర్వేషన్ చేసుకున్నారు. అలా చేయించుకోని దూరప్రాంత ప్రయాణికులు మాత్రం ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దాంతో వారు అమాంతం ఛార్జీలు పెంచేశారు. అటు ప్రయాణాలను నిలుపుకోలేక, ఇటు ఛార్జీల భారాన్ని మోయలేక ప్రయాణికులు సతమతమవుతున్నారు.



మెము రైలెక్కేందుకు పోటీ పడుతూ..

ఏంటీ దోపిడీ?

- నెల్లూరు నుంచి హైదారాబాద్‌కు వెళ్లే ఏసీ స్లీపర్ బస్సులో రూ. 2,662 చొప్పున ఆదివారం భారీగా ఛార్జీలు వసూలు చేశారు. అదే సాధారణ రోజుల్లో రూ. 1800 మాత్రమే. ఇక ఏసీ బస్సుకు సాధారణ రోజుల్లో రూ. 990 ఉండగా.. ప్రస్తుతం రూ. 1400 ఛార్జీ వసూలు చేస్తున్నారు. ఇక నాన్ ఏసీ బస్సులో సాధరణ రోజుల్లో రూ. 524 వసూలు చేస్తుండగా.. ఇప్పుడు రూ. 800 గుంజుతున్నారు.
- నెల్లూరు నుంచి బెంగళూరుకు సైతం ఛార్జీలను భారీగానే పెంచేశారు. సాధారణ రోజుల్లో ఏసీలో రూ. 600 లున్న ఛార్జీని ప్రస్తుతం రూ. 1400లకు పెంచేశారు. ఇక స్లీపర్ బస్సుకు చెప్పాల్సిన పనేలేదు సాధారణ రోజుల్లో రూ. 2 వేలుగా ఉంటే అది నేడు రూ. 2,600లకు చేరుకుంది.
- **40కు పైగా ప్రైవేటు ట్రావెల్స్ :** నెల్లూరు నుంచి ప్రతిరోజూ 40కు పైగా బస్సులు హైదరాబాద్, బెంగళూరుకు వెళుతున్నాయి. ఇక రద్దీ రోజుల్లో వీటి సంఖ్య 60కు పైగానే ఉంటోంది. అంటే ప్రైవేటు ట్రావెల్స్ వారు మరో 20 బస్సులను అదనంగా నడుపుతున్నారు. వాటిని ఎక్కడ నుంచి తీసుకొస్తారో, వాటికి అనుమతులు ఉంటాయో, లేవో ఆర్టీవో అధికారులకే తెలియాలి. రద్దీ సమయాల్లో ఇలా అదనంగా బస్సులు తిరుగుతున్నా.. ఆర్టీవో అధికారులు మాత్రం స్పందించి తనిఖీలు చేపట్టింది మాత్రం లేదు.

ఆర్టీసీ ఏం చేస్తోంది?

ప్రత్యేక రోజులు, పండుగలు, సెలవుల్లో ప్రత్యేకంగా బస్సులను నడపాల్సిన ఆర్టీసీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. నెల్లూరు రీజియన్ పరిధిలో ఈ సెలవులకు ఒక్క ప్రత్యేక బస్సు వేయకపోవడం గమనార్హం. కేవలం 15వ తేదీ మాత్రమే ఓ 40 బస్సులను మాత్రమే ఏర్పాటు చేసింది. అధిక ఛార్జీలను వసూలు చేసే ప్రైవేటు ట్రావెల్స్‌పై నిఘా పెంచాల్సిన రవాణా అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపడుతుంటంతో ప్రైవేటు ఆపరేటర్లు పెంచే ఛార్జీల మోతను ఎవరూ ఆపలేకపోతున్నారు. దీంతో సామాన్య ప్రజలు ఇక చేసేదేమీలేక అధిక ఛార్జీలు చెల్లిస్తూ ప్రయాణాలు చేస్తున్నారు.



ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు